ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలం

నవతెలంగాణ-మునుగోడు



కాంగ్రెస్ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని బీఆర్ఎస్ మండల మండల ప్రధాన కార్యదర్శి పగిళ్ల సతీష్ అన్నారు. సోమవారం మండలంలోని గూడపూర్ గ్రామంలో బీఆర్ఎస్ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి క్యామ మల్లేష్‌కు ఓటు వేయాలని ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు లాల్ బహుదూర్‌గౌడ్, పోలగోని సైదులుగౌడ్, దోటి కరుణాకర్ నన్నూరు భూపతిరెడ్డి, మేకల శ్రీనివాస్‌రెడ్డి, వనం లింగయ్య అయితగోని విజయ్‌గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు మల్లేష్ పాల్గొన్నారు.

ఓటరు ఫెసిలిటేషన్ కేంద్రాలలో ఇబ్బందులు కలగకుండా చూడాలి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

ఓటరు ఫెసిలిటేషన్ కేంద్రాలలో పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం వినియోగించుకునేందుకు వచ్చిన ఉద్యోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన ఆదేశించారు. సోమవారం ఆమె నల్గొండ జిల్లా కేంద్రంలోని కోమటి రెడ్డి ప్రతీక్ రెడ్డి మెమోరియల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి అక్కడ పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునే ప్రక్రియను తనిఖీ చేశారు. పోస్టల్ బ్యాలెట్ ఓటు వేసేందుకు వచ్చిన ఉద్యోగులకు అసౌకర్యం కలగకుండా హెల్ప్ డెస్క్ ఏర్పాటు,అవసరమైన టెంటు, కుర్చీలు, అలాగే తాగునీరు ఏర్పాటు చేయాలని, హెల్ప్ డెస్క్ లో సిస్టం లేదా లాప్టాప్ ఆధారంగా ఎపిక్ ను పరిశీలించి ఓటు వేసే గది ఇతర వివరాలను స్పష్టంగా తెలియజేపాలని ఆదేశించారు. ఓటు వేసేందుకు వచ్చిన ప్రతి ఉద్యోగికి తప్పనిసరిగా ఓటు వేసేలా అవకాశం కల్పించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో పోస్టల్ బ్యాలెట్ జిల్లా నోడల్ అధికారి శ్రీదేవి ఉన్నారు.

మతోన్మాద బీజేపీని చిత్తుచిత్తుగా ఓడించండి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి

నవతెలంగాణ-చండూరు



నిరంతరం ప్రజాసమస్యల పరిష్కారం కోసం అనునిత్యం అలుపెరుగని పోరాటాలు నిర్వహిస్తున్న ప్రజల మధ్య ఉంటూ ప్రశ్నించే ప్రజాగొంతుక సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ఎండి జహంగీర్‌ను గెలిపించాలని ఆ పార్టీ జిల్లాకార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు.సోమవారం గట్టుప్పల్ మండలంలోని తేరట్‌పల్లి గ్రామంలో ఎండి.జహంగీర్‌ను గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జహంగీర్ 35 సంవత్సరాలుగా కమ్యూనిస్టు పార్టీలో పని చేస్తూ ప్రజాక్షేత్రంలో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతూ తాగునీరు, సాగునీరు మూసీనదిని ప్రక్షాళన చేయాలని అనేక ఉద్యమాలు,పాదయాత్రలు నిర్వహించిన ప్రజానాయకుడన్నారు. నీతి,నిజాయితీతో కూడిన రాజకీయాలు చేస్తూ ప్రజాపోరాటాలే తన దినచర్యగా నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటున్న వ్యక్తి అన్నారు.భువనగిరి గడ్డ కమ్యూనిస్టుల అడ్డా అని కమ్యూనిస్టులు నడయాడిన ఈ గడ్డలో వారి వారసత్వాన్ని పుణికి పుచ్చుకొని ప్రజా నాయకునిగా ప్రజల మన్ననలు పొందిన గొప్ప వ్యక్తి అన్నారు. తమ పార్టీ పోరాటాల ఫలితంగా పేదలకు భూములు ఇళ్ల స్థలాలు సాధించి పెట్టారన్నారు. మోడీ ప్రభుత్వం దేశంలో దేశ సంపదనిను ఉన్నత వర్గాలకు దోచిపెడుతూ అంబానీ, ఆదానిలకు ప్రభుత్వరంగ సంస్థల్ని అమ్ముతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.మతం పేర, దేవుళ్ల పేర విభజిస్తూ పరిపాలన సాగిస్తున్నాడని, దుర్మార్గమైన పాలనకు గోరికట్టే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు.ప్రజలు మేలుకోకపోతే భారత రాజ్యాంగాన్ని మార్చి ఆప్లేస్‌లో మనువాదాన్ని తీసుకొచ్చే ప్రమాదం ఉందని హెచ్చరించారు వేలాదిమంది రైతులు దేశ నడిబొడ్డులో 13 నెలల పాటు సుదీర్ఘ పోరాటం తర్వాత దిగివచ్చి ముక్కు చెంపలు వేసుకుని మోడీ దిగొచ్చి నల్లచట్టాల్ని పోరాట ఫలితంగా వెనక్కు తీసుకున్నాడని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్ట నర్సింహ, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం, మాజీ మండల కార్యదర్శి బొట్టు శివకుమార్, పగిళ్ల శ్రీనివాస్, అచ్చిన శ్రీనివాసులు, వల్లూరి శ్రీశైలం, అచ్చిన లెనిన్, బరిగెల పరమేష్, బోయపల్లి పెద్దమల్లయ్య,పబ్బుమారయ్య, వావిళ్ళ నర్సింహ, తదితరులు పాల్గొన్నారు.

తుదిశ్వాస వరకు ప్రజాసేవకు అంకితమైన వ్యక్తి మాలి

నవతెలంగాణ-వేములపల్లి



ఎర్రజెండా నీడలో తుది శ్వాస వరకు ప్రజాసేవకు అంకితమైన వ్యక్తి మాలి పురుషోత్తం రెడ్డి అని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని మొలకపట్నం గ్రామంలో ఆయన మూడో వర్ధంతి సభనిర్వహించారు. ఈ సందర్భంగా జెండాను ఆవిష్కరించి విగ్రహానికి పూలమాలలు వేసి జోహార్లర్పించారు. అనంతరం మాట్లాడుతూ మాలి పురుషోత్తం రెడ్డి చిన్నతనం నుండి సిద్ధాంతాలకు ఆకర్షితులై ఉద్యమం బాట పట్టారన్నారు.తన కుటుంబాన్ని, ఆస్తులను లెక్కచేయకుండా ఉద్యమానికి అంకితమయ్యారన్నారు. మండలంలో జెడ్పీటీసీగా ఎన్నో సేవలు అందించారన్నారు.జెడ్పీటీసీ ఎన్నిక సమయంలో డబ్బుల కట్టలతో వచ్చిన వ్యక్తిని కాదని మాలి పురుషోత్తంరెడ్డి మంచితనానికి పట్టంకట్టి ఎన్నుకున్నారన్నారు. ఆయన జీవితం అందరికీ స్ఫూర్తిదాయకమన్నారు.ఆయన లేని లోటు తీర్చలేనిదన్నారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ 10 ఏండ్లు పరిపాలించి దోచుకున్నారన్నారు.ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రాజెక్టుల పేరుతో దండుకు న్నారన్నారు. లక్షల కోట్లు వెచ్చించి నిర్మించిన ప్రాజెక్టులు కూలిపోతు న్నాయన్నారు. నయా నవాబు లాగా రాష్ట్రంలో వ్యవహరించారన్నారు. లక్షల కోట్ల ప్రజాధనాన్ని వృధా చేసి నిరంకుశ పాలనను సాగించారన్నారు. అందుకే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పారన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్,బీజేపీలను నమ్మొద్దన్నారు .పౌర హక్కులను కాపాడుకోవడం కోసం సెక్యులర్ పార్టీలకు మద్దతిస్తున్నట్లు మళ్లీ బీజేపీ మూడోసారి అధికారంలోకి రాకుండా ఇండియా కూటమని గెలిపించడానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు డబ్బికారి మల్లేష్, వెంకటేశ్వర్లు, శశిధర్ రెడ్డి, గోవర్ధన, రమేష్ రెడ్డి, వరలక్ష్మీ, రాంరెడ్డి, రవినాయక్, మంగారెడ్డి, పరశురాములు, సైదులు, భిక్షం, భిక్షం, ప్రణీత్‌రెడ్డి, ఎల్లయ్య పాల్గొన్నారు.

ప్రజాగొంతుక జహంగీర్‌ను పార్లమెంట్‌కు పంపించండి

నవతెలంగాణ-మునుగోడు



ప్రజల పక్షాన ప్రశ్నించే గొంతును ప్రజలు ఆదరించి సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంటు అభ్యర్థి జహంగీర్‌ను గెలిపించాలని సీపీఐ(ఎం) మండల సహాయ కార్యదర్శి వరికుప్పల మత్యాలు కోరారు. సోమవారం మండలంలోని కల్వకుంట్ల గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలపై అనునిత్యం పోరాడే జహంగీర్‌ను పార్లమెంట్‌కు పంపేందుకు గ్రామాలలో రైతులు,కార్మికులు, కర్షకులు ఒక్కటై ఆశీర్వదించాలని కోరారు. భువనగిరి గడ్డపై సీపీఐ(ఎం) గెలిస్తే ప్రజల పక్షాన పార్లమెంటులో ప్రజా గొంతుకై కమ్యూనిస్టులు వినిపిస్తారని పేర్కొన్నారు. పదేండ్లుగా దేశాన్ని పాలిస్తున్న బీజేపీ ప్రభుత్వం ప్రజా సమస్యలను పరిష్కరించడంలో విఫలమైందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా కమిటీ సభ్యులు లింగస్వామి, సీపీఐ(ఎం) నాయకులు చిన్ననర్సింహ, మధు, బొందు సుందరయ్య యాదయ్య బొందు నవీన్, చేకూరి భిక్షం, బి.నర్సింహ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

కాంగ్రెస్ పార్టీలో పాత, కొత్త అనే తారతమ్యం లేకుండా మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి నాయకత్వంలో ఐక్యంగా పనిచేయాలని కాంగ్రెస్ అధ్యక్షుడు నల్గొండ పట్టణగుమ్ముల మోహన్‌రెడ్డి, మున్సిపల్ చైర్మెన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డిఅన్నారు. నల్లగొండ పట్టణంలోని 1వ వార్డు పానగల్ కు చెందిన 40 మంది బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు సోమవారం మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి క్యాంప్ కార్యాలయంలో కౌన్సిలర్ ఆలకుంట్ల మోహన్‌బాబు ఆధ్వర్యంలో కాంగ్రెస్‌పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్‌రెడ్డి, మున్సిపల్ చైర్మెన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. నూతనంగా పార్టీలో చేరిన వారికి హస్తం కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిం చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో ఉన్న వారంతా మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి నాయకత్వంలో ఏ కార్యక్రమం ఇచ్చిన విజయవంతం చేయాలన్నారు.పార్లమెంట్ ఎన్నికలలో రఘువీర్ రెడ్డికి అత్యధిక మెజార్టీ వచ్చే విధంగా పనిచేయాలని కోరారు. పార్టీలో కష్టపడి పనిచేసే వారికి ప్రాధాన్యత ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నల్గొండ మున్సిపల్ వైస్‌చైర్మెన్ అబ్బగోని రమేష్‌గౌడ్, జెడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్య, పానగల్‌కు చెందిన నాయకులు పాల్గొన్నారు.

చామలను గెలిపించుకునేందుకు చేయిగుర్తు పై ఓటు వేయండి

- కాంగ్రెస్ జిల్లా నాయకులు వేమిరెడ్డి జితేందర్‌రెడ్డి

నవతెలంగాణ-మునుగోడు



కాంగ్రెస్ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని గెలిపించుకునేందుకు చేయి గుర్తు పై ఓటు వేయాలని కాంగ్రెస్ జిల్లా నాయకులు, మాజీ పీఏసీఎస్ డైరెక్టర్ వేమిరెడ్డి జితేందర్ ఒడ్డి కోరారు. సోమవారం చల్మడ గ్రామంలోని బొత్తలగూడెంలో చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలవాలని భువనగిరి పార్లమెంట్ ఇన్‌చార్జి, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి పిలుపుమేరకు ఇంటింట ప్రచారం నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్, బిజెపి కళ్ళబొల్లు మాటలు చెపుతూ గారడి చేస్తున్న ప్రతిపక్షాల మాటలు నమ్మకండి, పేదల ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వానికే పట్టం కట్టాలని కోరారు.అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలను ప్రజల స్వాగతిస్తున్నారని అన్నారు. అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇళ్ళు అందిస్తాం, అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్ అందిస్తామన్నారు. మహిళలాలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత గ్యాస్ , ఉచిత కరెంటు ఇంకా అనేక సంక్షేమ పథకాలు, కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుంది అని అన్నారు. కాంగ్రెస్ చేపడుతున్న ప్రచారంలో చల్మడ ప్రజలంతా చామలకే జై కొడుతు న్నారన్నారు. ఈ కార్యక్రమంలో బతరాజు సత్యం, కొంక శంకర్, కొంక చంద్రయ్య, గుండెబోయిన నర్సింహాయాదవ్, రమేష్‌యాదవ్, యాదయ్య యాదవ్, యాదయ్య ఐదిరాజ్, బి.లాలయ్య ముదిరాజ్, మల్లికార్జున్‌గౌడ్, బాబుమాదిగ, బాతరాజు నర్సింహా , మహేష్‌యాదవ్, గంగాదేవి స్వామి తదితరులు పాల్గొన్నారు.

చామల గెలుపు కోసం ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-చిట్యాలటౌన్



పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం కాంగ్రెస్ నాయకులు చిట్యాల మండలంలోని వట్టిమర్తి, తాళ్ల వెల్లంల, ఏపూరు, పేరేపల్లి ఉరుమడ్ల గ్రామాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్ భువనగిరి ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్‌రెడ్డిని గెలిపించాలని ఇంటింటికి ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనర్సింహ, చిట్యాల సింగిల్ విండో మాజీ చైర్మెన్ నర్రా మోహన్‌రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ కాటం వెంకటేశం, కాంగ్రెస్ నాయకులు పల్లపు బుద్ధుడు,ఉరుమడ్ల మాజీ ఎంపీటీసీ పోలగోని స్వామి, వేలిమినేడు సింగిల్విండో చైర్మెన్ ఏనుగు రఘుమారెడ్డి, పేరేపెల్లి సర్పంచ్ వెంకటేశం, నాగరాజు,చిలుకలమెట్ల సైదులు, అద్దెలలింగారెడ్డి, పాలెం కృష్ణ,లింగస్వామి, కృష్ణారెడ్డి, వలిగొండ లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

చండూరు: కాంగ్రెస్ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి గెలుపు కోసం కాంగ్రెస్ జిల్లా నాయకులు కలిమికొండ జనార్దన్, భూతరాజు వేణు మున్సిపల్ పట్టణంలోని 212 బూత్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పదేండ్లుగా అధికారంలో ఉన్న బీజేపీ ప్రజలకు చేసిన మోసాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమపథకాలను అందిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో భూతరాజు సూర్యం, రావిరాల వెంకన్న, సంగెపు శ్రీనివాస్, పాలకూరికిరణ్, గజం ఉమేష్, పులిపాటిగోపయ్య, చెన్నగాని శ్రీకాంత్ , గురుజ రమేష్, పద్మ, పవన్‌కుమార్ పాల్గొన్నారు.

నకిరేకల్ : కాంగ్రెస్ భువనగిరి ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ ఆ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలోని ముత్యాలమ్మగుడి, వడ్డెరబస్తీ ప్రాంతంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం మరోసారి అధికారంలోకొస్తే దేశాన్ని తాకట్టు పెడతారని ఆవేదన వ్యక్తం చేశారు. రానున్న ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటేసి కిరణ్‌కుమార్‌రెడ్డిని గెలిపించాలన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సమస్యాత్మక ప్రాంతాల్లో ఫ్లాగ్‌మార్చ్

నవతెలంగాణ-పెద్దవూర

ఫెమిలైజేషన్ ఎక్సర్‌సైజ్‌లో భాగంగా లోక్‌సభ ఎన్నికల సందర్భంగా స్పెషల్ ఆర్మ్‌డు ఫోర్స్, రాపిడ్ యాక్షన్ ఫోర్స్ బలగాలతో ఆదివారం రాత్రి మండలంలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రమైన చలకుర్తి లో మరియు ఇతర సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర్ రాజు ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ ఫ్లాగ్ మార్చ్‌లో రాపిడ్‌యాక్షన్‌ఫోర్స్ బలగాలతో పాటు స్థానిక పోలీసులు, స్పెషల్ యాక్షన్ టీం పోలీసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా రాపిడ్ యాక్షన్ ఫోర్స్ బలగాలు ముందుగానే సమస్యాత్మ క పోలింగ్ కేంద్రాలలో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించామని తెలిపారు.ప్రజలు ఎలాంటి భయం లేకుండా నిర్భయంగా ఓటు హక్కు వినియోగించు కోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సాగర్ సీఐ బీసన్న,ఎస్సైలు వీరబాబు,సంపత్, సిబ్బంది హరిలాల్,సైదిరెడ్డి యాదగిరి పాల్గొన్నారు.

బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపు కోరుతూ ప్రచారం

నవతెలంగాణ-నాంపల్లి

భువనగిరి పార్లమెంటు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి క్యామ మల్లేష్ గెలుపు కోరుతూ నాంపల్లి మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గుమ్మడపు నరసింహారావు ఆ సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహిస్తూ ఉపాధి హామీ కూలీలను ఓటు అభ్యర్థించారు. ప్రతి ఒక్కరు కారు గుర్తుకు ఓటు వేసి భువనగిరి పార్లమెంటు బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు బొల్లంపల్లి వెంకటేశ్వర్లు, ఇట్టం వెంకటరెడ్డి, నక్క చంద్రశేఖర్, కుంభం చరణ్ రెడ్డి, బెల్లి సత్తయ్య, కామిశెట్టి పాండు, కర్నే.యాదయ్య, నాంపల్లి సంజీవ, గంజి సంజీవ, ఎదుల్ల సైదులు, ఎదుళ్ళ యాదగిరి, గౌరు కిరణ్, కనకటి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

రూ:3,20,000 జప్తు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

పార్లమెంట్ జనరల్ ఎలక్షన్ 2024 ఎలక్షన్స్ సందర్భంగా .సోమవారం మండల కేంద్రంలో ఎస్సై నర్రా అంతిరెడ్డి, వారి సిబ్బంది వాహనాలను తనిఖీ చేయగా ఎలాంటి ఆధారాలు లేకుండా వివిధ వ్యక్తుల వద్ద నుండి, రూ:3,20, 000 దొరకగా, అట్టి డబ్బులకు ఆధారాలు చూపనందున డబ్బులు పట్టుబడి చేసి జప్తు చేశామన్నారు.

బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్‌తో అభివృద్ధి సాధ్యం

నవతెలంగాణ-శాలిగౌరారం



మండలంలోని అడ్లూరు గ్రామంలో బీఆర్ఎస్ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి క్యామ మల్లేష్ గెలుపు కొరకు ఆ పార్టీ నాయకులు ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి క్యామ మలేష్ అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు అయితగోని వెంకన్న, మాజీ మండలఅధ్యక్షులు కట్ట వెంకటరెడ్డి, మండలనా యకులు మామిడి సర్వయ్య, హతీష్‌రెడ్డి,రాచకొండగణేష్, దొనకొండ ఆంజనేయులు, బోడ నర్సింహ, ఉప్పలయ్య,బోడ రవి, ఉబని రాములు, కోపు సైదులు,తదితరులు పాల్గొన్నారు.

పేదల పక్షపాతి జహంగీర్‌ను గెలిపించండి

నవతెలంగాణ-నకిరేకల్

పేదల పక్షపాతి ఎండి జహంగీర్‌ను రానున్న పార్ల మెంట్ ఎన్నికల్లో గెలిపించాలని కోరుతూ సీపీఐ(ఎం) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నకిరేకల్ పట్టణంలో ఒకటి తొమ్మిది వార్డులలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ కార్యదర్శి వంటిపాక వెంకటేశ్వర్లు మాట్లాడారు.మోడీ ప్రభుత్వాన్ని దించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు వంటెపాక కృష్ణ, బహు రోజు ఇందిర, చిన్నబోయిన నాగమణి, గురిజ స్వరూప, పన్నాల శశికళ, జమదగ్ని, శ్రీనివాస్, యాదగిరి పాల్గొన్నారు.

విరిగిపడిన చెట్టు.. నిలిచిపోయిన రాకపోకలు

నవతెలంగాణ-పెద్దవూర

మండలం పరిధిలోని చలకుర్తి -కుంకుడు చెట్టు తండా, జవహర్ నవోదయ విద్యాలయం, తూర్పు పులిగూడెం మార్గంలో ఆదివారం రాత్రి వీచిన ఈదురు గాలులకు రోడ్డు పక్కన ఉన్న పెద్ద తుమ్మ చెట్టు విరిగి రహదారికి అడ్డంగా పడిపోయింది. దాంతో పలు గ్రామాలకు రాకపోకలు నిలిచి పోయాయి. అంతే గాక హరితహారంలో భాగంగా రోడ్డుకిరువైపులా ఏపుగా పెరిగిన చెట్లు ఈదురు గాలులతో కూడిన వర్షం పడడంతో చెట్ల కొమ్మలు విరిగి రోడ్డుపై పడ్డాయి. దీంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు చెట్లకొమ్మలు తొలగించాలని కోరుతున్నారు.

సీపీఐ(ఎం)కు కేవీపీఎస్ సంపూర్ణ మద్దతు

- కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పాలడుగు నాగార్జున వెల్లడి

నవతెలంగాణ-నాంపల్లి



భువనగిరి పార్లమెంటు ఎన్నికలలో సీపీఐ(ఎం) పార్లమెంటు అభ్యర్థి జహంగీర్‌కు కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలడుగు నాగార్జున తెలిపారు. సోమవారం నాంపల్లి మండలంలోని మేళ్లవాయి గ్రామంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొని కరపత్రాలు పంపిణీ చేసి మాట్లాడారు. రాష్ట్రంలో సామాజిక అంశాలపై రాజీలేని పోరాటాలు నిర్వహించిందని దళితుల పక్షాన నికరమైన పోరాటాలు నిర్వహించే సామాజిక అంశాలకు సిపిఎం సంపూర్ణ మద్దతుగా ఉండి మద్దతు తెలిపిందని తెలియజేశారు. రాష్ట్రంలో అంటరానితనము కుల నిర్మూలన కోసం రాజీలేని పోరాటాలు నిర్వహిస్తామని ఈ ఎన్నికల్లో భారత రాజ్యాంగాన్ని తొలగించే కుట్రల నుండి తిప్పికొట్టాలని అంటే సిపిఎం అభ్యర్థి ఎండి జహంగీర్ గెలుపు అనివార్యమని అన్నారు. ఉపాధి కూలీలకు మహాత్మ గాంధీ ఉపాధి హామీ చట్టాన్ని తీసుకొచ్చి పేదలకు మేలు చేసిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మం పార్టీ శంకర్, కెవిపిఎస్ నాయకులు కొమ్ము వెంకన్న, గ్రామ కార్యదర్శి కొమ్ము లక్ష్మయ్య, కొమ్ము ముఖేష్, పర్వతాలు, రాములు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ కౌన్సిలర్లు

నవతెలంగాణ-దేవరకొండ

దేవరకొండ మున్సిపాలిటీ వైస్ చైర్మెన్‌తో సహా బీఆర్ఎస్ పార్టీకి చెందిన కౌన్సిలర్, కోఆప్షన్ సభ్యులు అందరూ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ సమక్షంలో సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. మున్సిపల్ వైస్ చైర్మెన్ రహత్‌అలీ కౌన్సిలర్లు మహమ్మద్ రైస్ తౌఫిక్ ఖాద్రి. జయప్రకాష్ నారాయణ పాలెపు మల్లేశ్వరి అశోక్ ఇలియాస్ పటేల్ చెన్నయ్య కో ఆప్షన్ సభ్యులు జింకల లింగయ్య కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మూలిగే నక్క మీద తాటికాయ పడ్డట్టు కెసిఆర్ సాగు, తాగు నీటి వ్యవస్థను గాలికి వదిలేసి, గోదావరి బేసిన్ లో కొట్టుకుపోయే ప్రాజెక్టులు కట్టి,ఇప్పుడు ఎన్నికలు అనగానే తిరిగి ప్రజలు ఎన్నుకున్న ఇందిరమ్మ ప్రభుత్వం మీద బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రజాప్రతినిధులు, వార్డు కౌసర్లు,పార్టీ కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు,అన్ని విభాగాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ విషప్రచారం మాని ఓట్లడగాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

బీజేపీ ముస్లిములపై విషప్రచారం మానుకొని, దేశానికి చేసిన మంచిపనులు ఏవైనా ఉంటే వాటిని చెప్పి ప్రజలను ఓట్లు అడగాలని ఆవాజ్ జిల్లా అధ్యక్షులు మహమ్మద్ అంజద్ హితవు పలికారు. మిర్యాలగూడలో సోమవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. బీజేపీ ప్రభుత్వం పదేళ్ల పాలనలో చెప్పుకోవడానికి ప్రజలకు చేసిన ఒక్క మంచి పని కూడా లేకపోవడం వల్లనే మత విద్వేషాలు రెచ్చగొట్టి మళ్ళీ అధికారంలోకి రావాలని ప్రయత్నిస్తోందని విమర్శించారు. ముస్లిం మైనారిటీలు పేదరికం, నిరుద్యోగం, నిరక్షరాస్యత, వెనుకబాటుతనం వంటి సమస్యలతో సతమత మవుతున్నారని అనేక ప్రభుత్వాన్ని నివేదికలు చెబుతున్నాయని, ఇవేవీ పట్టించుకోకుండా, వాస్తవాలను మరుగుపరిచి బిజెపి మైనారిటీలపై అబద్ధాలతో, అసత్యాలతో విషప్రచారం చేస్తున్నదని బిజెపి వైఖరిని దుయ్యబట్టారు. పైగా ముస్లిం రిజర్వేషన్లు రద్దు చేస్తామని అమిత్ షా ప్రకటించడం సరైంది కాదన్నారు. బిజెపి అధికార దాహంతో ప్రజల మధ్య చిచ్చు పెడుతూ లౌకిక వాదాన్ని, మత సామరస్యాన్ని దెబ్బ తీస్తున్నదని అన్నారు. లౌకిక, ప్రజాస్వామ్య విలువలను రక్షించుకోవడానికి బిజెపిని గద్దెదించాలని ఆయన కోరారు.దేశాన్ని, రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని మోడీ నియంతృత్వం నుండి ప్రజలే కాపాడుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆవాజ్ జిల్లా ఉపాధ్యక్షులు యండి.ఆయుబ్, వదూద్, ఖజమౌనొద్దీన్ పాల్గొన్నారు.

చెరువుల్లో మట్టి దందా..!

- అనుమతులు లేకున్నా తవ్వకాలు
- మండలంలో రెచ్చిపోతోతున్న మట్టి మాఫియా
- వ్యవసాయ భూముల్లో, ఇళ్ల మధ్యలో ఇటుక బట్టీల ఏర్పాటు

నవతెలంగాణ-పెద్దవూర



మండలంలో మట్టి మాఫియా రెచ్చిపోతోంది. అనుమతులు లేకుండా చెరువుల్లో మట్టి తవ్వి విక్రయిస్తూ కొందరు అక్రమార్కులు జేబులు నింపుకుంటున్నారు. రైతుల అవసరాల సాకుతో మండలంలోని నాయిన వాణికుంట చెరువులో గత రెండు రోజులుగా కొల్లగొట్టి తరలించుకు పోతున్నారు. కొంత మంది ట్రాక్టర్ యజమానులు మట్టి మాఫియా అవతారం ఎత్తి వ్యాపారం చేస్తూ రూ.లక్షలు గడిస్తున్నారు. ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారులు మాత్రం ఉదాసీనంగా వ్యవహరించడంతో మట్టి మాఫియా ఆగడాలు మితిమీరుతున్నాయి. మండలంలోని నాయినవానికుంట చెరువు, చెరువులు, కుంటలతోపాటు ప్రైవేటు భూములలో నుంచి మట్టిని మాఫియా తవ్వేస్తుంది. మట్టిని ట్రాక్టర్లల్లో ఖాళీ స్థలాలు, లేఅవుట్లుకు తరలిస్తూ ఒక్కొక్క ట్రాక్టర్ ఐదు వందల నుంచి ఏడు వందల వరకు వసూలు చేస్తున్నారు భారీగా మట్టి వ్యాపారం చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. అదేవిధంగా ఉపాధి హామీ పథకంలో చెరువులలో తీసిన మట్టిని రైతులకు ఉపయోగపడే మట్టిని ఇటుక బట్టీలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. పగలు, రాత్రి తేడా లేకుండా తవ్వకాలు చేపడుతున్నా సంబంధిత అధికారులు మాత్రం అటు వైపు కన్నెత్తి చూడకపోవడంపై ప్రజల్లో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమంగా మట్టి తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

వ్యవసాయ భూముల్లో ఇటుక బట్టీలు

భూ పరిరక్షణ చట్టం 129/12లో పేర్కొన్నట్లుగా వ్యవసాయానికి పనికి రాని భూముల్లో ఇటుక బట్టీలు నిర్వహించాలి. అయితే గ్రామీణ ప్రాంతాల్లో నిబంధనలకు విరుద్ధంగా మండల కేంద్ర పరిధిలో పంట భూముల్లోనే ఇటుక బట్టీలు ఏర్పాటు చేస్తున్నారు. రైతుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని అధికారులకు మామూళ్లు చెల్లించి అడ్డదారుల్లో బట్టీలు నిర్వహిస్తున్నారనే విమర్శలు లేకపోలేదు. ఈ వ్యవహారం యథేచ్ఛగా కొనసాగుతున్న పట్టించుకునే నాథుడే కరువయ్యారు. పచ్చని పొలాల పక్కనే ఇటుక బట్టీలు నిర్వహిస్తుండడంతో ఆ ప్రభావం వాటిపై పడి పంటలు నష్టపోతున్నాయి.

వ్యాపారులదే హవా

ఇటుక బట్టీల కోసం చెరువు మట్టిని అక్రమ రవాణా చేస్తున్నా అధికారులు పట్టించుకోకపోవడం మూలంగా వారు ఇష్టారాజ్యంగా దందాను కొనసాగిస్తున్నరన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇటుక తయారీ కోసం అక్రమార్కుల కన్ను చెరువు మట్టిపై పడింది. సంబంధిత శాఖ అధికారులు అక్రమార్కులతో చేతులు కలిపినట్టు విశ్వసనీయ సమాచారం.

పంటలపై ప్రభావం..

పొలాల మధ్య ఇటుకల తయారీ కేంద్రాలను ఏర్పాటు చేయడం వల్ల వాటి కోసం ఉపయోగించే వ్యర్థాలు, పొట్టు, బొగ్గు, ప్లాస్టిక్ వస్తువుల కారణంగా పంటల దిగుబడిపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని రైతు వాపోయారు. ఏటా వరి, ఇతర పంటల సాగు చేస్తున్నారు. దిగుబడి రావడం లేదని రైతులు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు మట్టి మాఫియా, ఇటుకల తయారీ కేంద్రాల నిర్వాహకుల పై చర్యలు తీసుకోవాలని ప్రజలు, రైతులు కోరుతున్నారు.

ప్రభుత్వాలు మారినా యాదవుల తలరాతలు మారలే

నవతెలంగాణ-మిర్యాలగూడ

ప్రభుత్వాలు మారినా యాదవుల, కురుమల తలరాతలు మారలేదని, గత ప్రభుత్వములో రెండో విడత సబ్సిడీ గొర్రెలకు గాను రూ.43,750లు వాటాదనం కింద డిడిలు చెల్లించిన గొల్ల, కుర్మ లబ్దిదారులకు తక్షణమే అట్టి గొర్రెలను పంపిణి చేయాలని లేనిచో వెంటనే కట్టిన డిడి డబ్బులను తిరిగి లబ్దిదారుల ఖాతాలో జమచేయవలసినదిగా మిర్యాలగూడ డివిజన్ యాదవ సంఘం అధ్యక్షుడు చిమట యర్రయ్య యాదవ్ ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ రెండో విడత సబ్సిడీ గొర్రెలకు గాను రాష్ట్ర వ్యాప్తంగా లబ్దిదారులు గత సంవత్సరం మే, 2023 నెలలో డిడిలు చెల్లించి సంవత్సరం కావస్తున్నప్పటికిని, నేటికి అట్టి సబ్సిడీ గొర్రెలను లబ్దిదారులకు పంపిణి చేయలేదని వారు తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సబ్సిడీ గొర్రెలను పంపిణి చేయాలని కోరారు.

పిడుగుపాటుకి ఎద్దు మృతి

నవతెలంగాణ-నాగారం

పిడుగుపాటుకి గురై ఎద్దు మృతి చెందిన సంఘటన ఆదివారం రాత్రి నాగారం మండలం మాచిరెడ్డిపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. సానికులు గ్రామస్తులు తెలిపిన ప్రకారం.. షీలా శ్రీశైలం రోజువారి లాగానే వ్యవసాయ క్షేత్రంలో పశువులు వేస్తుండగా ఒక్కసారిగా ఈదురు గాలులు, వర్షం రావడంతో, ఒక్కసారిగా ఎద్దుపై పిడుగు పడి అక్కడికక్కడే మృతి చెందింది. ఎద్దు చనిపోవడంతో రైతు కన్నీరు మున్నీరుగా విలపించారు. ఎద్దు విలువ సుమారు రూ.80000 ఉంటుందని రైతు వాపో యారు. ప్రభుత్వం తనను ఆదుకోవాలని అన్నారు.



రఘువీర్‌రెడ్డిని గెలిపించాలి

నవతెలంగాణ-మునగాల

ఈ నెల13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ నల్లగొండ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డిని గెలిపించాలని సీపీఐఎం,కాంగ్రెస్ సీనియర్ నాయకులు బుర్రి శ్రీరాములు,నల్లపాటి శ్రీనివాస్ కోరారు. సోమవారం అమరవీరుల స్మారక భవనంలో ఆ పార్టీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సీపీఐఎం మండల కార్యదర్శి చందా చంద్రయ్య, కాంగ్రెస్అధ్యక్షులు కొప్పుల జైపాల్‌రెడ్డి, వైస్ ఎంపీపీ బుచ్చిపాపయ్య, ఎలకనరేందర్‌రెడ్డి, సీపీఐ(ఎం) కార్యదర్శివర్గసభ్యులు జూలకంటివిజయలక్ష్మి, దేశిరెడ్డి జ్యోతి,మల్లారెడ్డి,పాల్గొన్నారు.



కార్మిక, కర్షకుల పక్షాన పోరాడే జహంగీర్‌ను గెలిపించండి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి

నవతెలంగాణ-నూతనకల్

కార్మిక, కర్షకుల పక్షాన నిరంతరం పోరాడే సీపీఐ(ఎం) భువనగిరి ఎంపీ అభ్యర్థి ఎండి జహంగీర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించి పార్లమెంట్‌కు పంపాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి కోరారు.సోమవారం మండల పరిధిలోని లింగంపల్లి గ్రామంలో నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో ఆయన మాట్లాడారు.కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉన్న పదేండ్లకాలంలో దేశ ప్రజలను దివాలా తీయించి కార్పొరేట్లను అందలం ఎక్కించారని విమర్శించారు. గత ఎన్నికల్లో విదేశాల్లో దాచుకున్న డబ్బును ప్రతి కుటుంబానికి రూ.15 లక్షల చొప్పున అకౌంట్‌లో వేస్తానని మాటలు చెప్పి మోసం చేసిందన్నారు.కులం, మతం ,దేవుని పేరుతో మళ్లీ అధికారంలో రావడం కోసం ప్రజలను రెచ్చగొడుతూ విభజించి పాలించాలని చూస్తున్నారని తెలిపారు. ఈ ఎన్నికల్లో మతోన్మాద బీజేపీ,బీఆర్ఎస్, కాంగ్రెస్‌ను ఓడించి ప్రజల మనిషి సీపీఐ(ఎం) భువనగిరి ఎంపీ అభ్యర్థి జహంగీర్ సుత్తికొడవలి నక్షత్రం గుర్తుకు ఓటేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి కందాల శంకర్‌రెడ్డి,జిల్లా కమిటీ సభ్యులు దండా వెంకట్‌రెడ్డి, వేల్పుల వెంకన్న, ఆత్మకూరుఎస్ మండల కార్యదర్శి ఆవిరి అప్పయ్య, బెల్లంకొండ వెంకటేశ్వర్లు, నూకలగిరిరెడ్డి, సానబోయిన ఉపేందర్, తొండల నారాయణ,డీవైఎఫ్ఐ నాయకులు నాగరాజు,లింగంపల్లి గ్రామానికి చెందిన జోజి లింగయ్య,బోయిన మల్లయ్య, నాగులు, కొరివినందమ్మ, కన్నెగంటిఎల్లయ్య,మాదాసు వెంకన్న,దేశపంగు వీరయ్య, మేకలమధు, సంతోష్ పాల్గొన్నారు.



ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయండి

- తడిసిన ధాన్యం కూడా కొనుగోలు చేస్తాం
- రైతులు అధైర్యపడొద్దు
- కలెక్టర్ ఎస్.వెంకట్రావ్

నవతెలంగాణ-ఆత్మకూరుఎస్

ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలని కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఆత్మకూరు ఎస్. మండలంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి ధాన్యాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం చివరి గింజను కొనుగోలు చేస్తామని తడిసిన ధాన్యం వలన రైతులు అధైర్య పడవద్దన్నారు.అన్ని కొనుగోలు కేంద్రాల్లో అకాల వర్షాల వలన ధాన్యం తడవకుండా ముందస్తుగా తార్పాలిన్లు అందుబాటులో ఉంచామన్నారు.కురుస్తున్న వర్షాలవలన ఎక్కడ కూడా రైతులు తెచ్చిన ధాన్యం తడవకుండా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే ట్యాగింగ్ మిల్లులకు పంపాలని, ,మిల్లర్లు వెంటనే వాహనాల్లో ధాన్యాన్ని దిగుమతి చేసుకోవాలని సూచించారు. కొనుగోలుకేంద్రాల ద్వారా 31,335 మంది రైతుల నుండి 1,84,485.000 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామన్నారు.రైతులకు ఇప్పటివరకు రూ. 225 కోట్లు చెల్లించామని పేర్కొన్నారు. అన్నికేంద్రాల్లో మండలస్థాయి అధికారులు అలాగే ప్రత్యేక అధికారులు పరిశీలన చేయాలన్నారు.కేంద్రాల్లో పాతగోనె సంచుల బదులు కొత్త గోనే సంచులు వాడాలన్నారు. అలాగే పాత సంచులు ఉంటే తిరిగి పంపాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వినోద్ కుమార్, పీఏసీఎస్ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.



తిరుమలగిరిలో బీర్ల కొరత

- ఆందోళనలో మద్యం ప్రియులు

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో 20 రోజులుగా మద్యం షాపులలో బీర్లు సరఫరా చేయకపోవడం మూలంగా వినియోగదారులు ఆందోళన చెందుతున్నారు.మున్సిపల్ కేంద్రంలో ఉన్న మద్యం షాపులు బార్లలో బీర్ల సరఫరా సక్రమంగా లేకపోవడం మూలంగా ఎండాకాలం ఎండలు మండిపోతుడడడంతో మద్యం ప్రియులు బీర్ల కోసం ఎగబడుతున్నారు మున్సిపల్ కేంద్రంతో పాటు మండలపరిధిలోని వివిధ గ్రామాల్లో ఉన్న బెల్టు షాపులో కూడా బీర్లు దొరకకపోవడంతో ఆయా గ్రామాల్లో ఉన్న మందు ప్రియులు బీర్ల కోసం ఆరాటపడుతున్నారు.కొన్నిరోజులుగా ఎండలు విపరీతంగా కొట్టడంతో చల్లదనం కోసం వివిధ గ్రామాల నుండి వచ్చే మద్యం ప్రియులతో పాటు వివాహాది శుభకార్యాలకు వచ్చే వారు కూడా వైన్‌షాపులతోపాటు బెల్ట్ షాపులలో బీర్ల కోసం ఎగబడుతున్నారు. దీంతో వారు సమాధానం చెప్పలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.రాష్ట్ర ప్రభుత్వం మద్యం అమ్మకాలను దృష్టిలో పెట్టుకొని ప్రతి ఎండాకాలంలో అమ్మకాలు పెరుగుతుండడంతో అమ్మకాలకు తగ్గట్టుగా తయారీ లేకపోవడం వైన్‌షాప్ యజమానులు బీర్ల కోసం ఆర్డర్లు పెట్టిన సంబంధిత లిక్కర్ యజమానులు పంపకపోవడంతో మద్యం ప్రియులు వైన్‌షాప్‌లో నిలదీస్తున్నారు.ఎండాకాలం మద్యం విక్రయాలకు అనుకూలంగా బీర్లను సరఫరా చేస్తే తమకు ఇబ్బందులు ఉండవని యజమానులు తెలిపారు.దీంతో యజమానులు సమాధానం చెప్పలేక పోతున్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం బీర్ల తయారీతో పాటు సరఫరాను పెంచాలని కోరుతున్నారు.



కాంగ్రెస్‌తోనే తెలంగాణ సమగ్రాభివృద్ధి సాధ్యం

- ఎమ్మెల్యే మందులసామేలు

నవతెలంగాణ-తుంగతుర్తి

కాంగ్రెస్‌తోనే తెలంగాణ అన్ని రంగాలలో సమగ్రంగా అభివృద్ధి చెందుతుందని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు అన్నారు.సోమవారం మండల పరిధిలోని బండరామారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ తాజా మాజీ సర్పంచ్ ఉప్పునూతల ప్రణీత జయ చంద్రారెడ్డి, మాజీ ఎంపీటీసీ రేగటి రవి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మందుల సామేల్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు.వారికి ఎమ్మెల్యే కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించి మాట్లాడారు.సీఎం రేవంత్‌రెడ్డి చేస్తున్న అభివృద్ధి, సంక్షేమకార్యక్రమాలకు ఆకర్షితులై నియోజకవర్గంలోని విపక్షాలకు చెందిన తాజా మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరుతున్నారని తెలిపారు..కాంగ్రెస్ కార్యకర్తలు క్రమశిక్షణతో ఉండి సైనికుల్లా పనిచేసి భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామలకిరణ్‌కుమార్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు చెవిటి వెంకన్నయాదవ్,జిల్లా మహిళా అధ్యక్షురాలు తిరుమలప్రగడ అనురాధ కిషన్ రావు,మండలఅధ్యక్షులు దొంగరి గోవర్ధన్,మద్దికృష్ణమూర్తి,రేగటి వెంకటేష్,రేగటినరేష్,దాయం ఝాన్సీరెడ్డి,గుండగాని మహేందర్,రుద్ర రామచంద్రు తదితరులు పాల్గొన్నారు.



చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం

నవతెలంగాణ-కోదాడరూరల్

వేసవిలో పాదచారులకు తాగునీటి ఇబ్బందులు లేకుండా సామినేని. యువ సైన్యం సభ్యులు చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని టీపీసీసీ డెలిగేట్ చింతకుంట్ల. లక్ష్మీనారాయణరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని ప్రమీల అన్నారు.సోమవారం పట్టణంలోని జీవి మాల్ పక్కన ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు.చలివేంద్రం ఏర్పాటు చేసిన యువ సైన్యం అధ్యక్షులు వంగూరి గోపిని అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మెన్ కందుల కోటేశ్వరరావు, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు వంగవీటి రామారావు,కౌన్సిలర్ గంధం యాదగిరి సామినేని యువసైన్యం అధ్యక్షులు వంగూరి గోపి, మాజీ సర్పంచ్ వంగూరి ఏసుపాదం, పెద్దపంగు పాపారావు, మాతంగి అశోక్, వంగూరి నాగేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

మతోన్మాద బీజేపీని చిత్తుగా ఓడించాలి

నవతెలంగాణ-కోదాడరూరల్

పార్లమెంట్ ఎన్నికల్లో మతోన్మాద బీజేపీని ఓడించి లౌకిక ప్రజాస్వామిక శక్తులను గెలిపించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు,కాంగ్రెస్ నాయకులు ముత్తినేని కోటేశ్వరరావు అన్నారు.సోమవారం అనంతగిరి మండలం అమీనాబాద్ గ్రామంలో జుట్టుకొండ వీరయ్య అధ్యక్షతన జరిగిన సీపీఐ(ఎం),కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడారు. బీజేపీ పదేండ్ల పాలనలో పేదలకు ఒరిగిందేమీ లేదన్నారు.ప్రశ్నించే గొంతులపై అక్రమకేసులు పెడుతున్నారని విమర్శించారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన మోడీ ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకోలేదన్నారు.నల్లధనం తెచ్చి ప్రతి ఎకౌంట్లో 12 లక్షల రూపాయలు జమ చేస్తామని చెప్పినేటికీ చేయలేదన్నారు.ప్రభుత్వ రంగ సంస్థలను మొత్తం నిర్వీర్యం చేస్తూ అక్రమంగా అప్పనంగా అంబానీ,అదానిలకు కట్ట బెడుతుందని విమర్శించారు.ఈ సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఎం.ముత్యాలు, అనంతగిరి మండల కార్యదర్శి రాపోలు సూర్యనారాయణ, కాంగ్రెస్ నాయకులు,పీఏసీఎస్ చైర్మెన్ బోడపూడి సత్యనారాయణ, రామినేని శ్రీనివాసరావు, సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు సాదె కోటేశ్వరరావు, సురభి లక్ష్మీ, గోపతి భిక్షమయ్య గోపతి గోపయ్య, షేక్ కబీర్దాస్, కొండమడుగుల పెదవెంకటేశ్వర్లు, చిన్న వెంకటేశ్వర్లు, వెంకటి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



పశువుల సంరక్షణ చర్యలు చేపట్టాలి

- నీటి తొట్లలో నీరు నింపేలా చూడాలి
- జిల్లా పశుసంవర్ధక శాఖాధికారి కుమారస్వామి

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

వేసవి తీవ్రత నేపథ్యంలో పశువుల సంరక్షణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారి డా.కుమారస్వామి సూచించారు. సోమవారం కలెక్టరేట్‌లో పశువుల సంరక్షణ పై మండల వైద్యాధికారుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి తీవ్రత దృష్టిలో పెట్టుకొని పశువుల సంరక్షణకు అన్నిమండలాల్లో పటిష్ట చర్యలు తీసుకోవాలని సూచించారు. పశువులు ఎండలకుసైతం వెరవకుండా విజయ వంతంగా గాలికుంటు నివారణా టీకాలు పూర్తిచేసినందుకు జిల్లా పశువైద్యాధికారులను అభినం దించారు. వేసవిలో పశువులకు తాగునీటి సమస్యలేకుండా ప్రతి గ్రామయిలో రెండు నీటితొట్లు ఉండేలా గ్రామపంచాయతీల సహకారంతో ఏర్పాటు చేయాలని సూచించారు.పశువులను ఉదయం 6-00 నుండి పది గంటల లోపు అలాగే సాయంత్రం 4-00 గంటల తరువాతనే మేతకు బయటకు పంపించాలన్నారు.చారు.గ్రామాల్లో ఇండ్ల వద్ద, బిల్డింగ్‌లపై పక్షుల తాగునీటికోసం పాత్రల్లో మంచినీరు అందుబాటులో ఉంచేలా ప్రజల్లో ప్రచారం చేయాలని సూచించారు. పశుసంక్షేమ పథకాల రూపకల్పనలో అతి ముఖ్యమైన వేసవికాల శాంపిల్ సర్వే. ప్రణాళికాబద్ధంగా నిర్వహించాలన్నారు.తద్వారా పశుసంపద ఉత్పత్తులపై. సమగ్ర నివేదిక ప్రభుత్వానికి అందించేందుకు వీలుగా ఉంటుందన్నారు. కార్యాలయాల్లో.రికార్డుల నిర్వహణపై నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ డా. పై పెంటయ్య మాట్లాడుతూ రికార్డులు శాఖ , ఉద్యోగుల పనితీరు క్రమశిక్షణ అలాగే జవాబుదారీతనానికి ప్రమాణికాలన్నారు.ప్రతిరిజిస్టర్ నిబంధనల ప్రకారం నిర్దీతకాలంలో నిర్వహిస్తూ వాటి జీవితకాలాన్నిబట్టి భద్రపరచాలని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యాలయ అసిస్టెంట్ డైరెక్టర్ బి.వెంకన్న ప్రాంతీయ పశు వైద్యశాలల అసిస్టెంట్ డైరెక్టర్స్, జిల్లా పశువైద్యులు తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-పాలకవీడు

పాలకవీడు మండలం రావిపహాడ్ గ్రామంలో బీఆర్ఎస్ నల్లగొండ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి గెలుపు కోసం సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆ పార్టీ మండల అధ్యక్షులు క్రిష్టిపాటి అంజిరెడ్డి మాట్లడుతూ రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్ అత్యధిక ఎంపీ సీట్లు గెలవబోతుందన్నారు.హుజూర్‌నగర్ నియోజకవర్గం పాలకవీడు మండలంలో కూడా బీఆర్ఎస్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డికే మెజార్టీ వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాలకవీడు పీఏసీఎస్ చైర్మెన్ సత్యనారాయణరెడ్డి, పార్టీ మండల అధికార ప్రతినిధి పసుపులేటి సైదులు, మండలపార్టీ ఉపాధ్యక్షులు తాటికొండ వెంకట్‌రెడ్డి, మంద నాగయ్య, ఎస్టీసెల్ మండల అధ్యక్షులు రామారావు, గ్రామశాఖ అధ్యక్షులు కాట వెంకటేశ్వరరెడ్డి, మాజీ సర్పంచ్ నంబూరి కృష్ణారెడ్డి, కాట కోటిరెడ్డి, సుందర్‌రావు పాల్గొన్నారు.

క్యామమల్లేశ్‌ను గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-మద్దిరాల

బీఆర్ఎస్ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి క్యామ మల్లేష్ గెలుపు కోరుతూ మండలంలోని రెడ్డిగూడెంలో ఆపార్టీ మండల అధ్యక్షుడు ఎస్ఏ రజాక్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ తెలంగాణ ప్రజలకు మోసపూరిత హామీలిచ్చి అధికారంలోకొచ్చిందన్నారు. నేడు ఆవిషయం ప్రజలకు అర్థమైం దన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు కుందూరు విష్ణువర్ధన్‌రెడ్డి, నాయకులు నాగేళ్లి శ్రవణ్‌కుమార్,మారెల్లి యాకయ్య, బెడద వెంకన్న,తాందారి ప్రతాప గౌడ్, దగ్గుల వెంకన్నయాదవ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా సౌడమ్మ తల్లి దృష్టి పూజ

నవతెలంగాణ-సూర్యపేటరూరల్

యాదవుల కులదైవం టేకుమట్ల చౌడమ్మతల్లి జాతర సూర్యాపేట మండల పరిధిలోని టేకుమట్ల గ్రామంలో ఈ నెల 19 న ప్రారంభం కానుంది. కాగా ముందుగా దృష్టి పూజా కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర నాయకులు వట్టెజానయ్యయాదవ్ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతరకు టేకుమట్ల,అనాజిపురం, పిల్లలమర్రి, ఉప్పలపహాడ్, బాలెంల, రాయినిగూడెం. తదితర గ్రామాల యాదవ కులస్తులందరూ పాల్గొని తల్లి దీవెనలు అందుకోవాలని తెలిపారు.

'ప్రశ్నించే గొంతుకను పార్లమెంట్‌కు పంపండి'

నవతెలంగాణ-తిరుమలగిరి

భువనగిరి పార్లమెంటు ఎన్నికలలో ప్రశ్నించే గొంతుకకు పట్టం కట్టాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు అన్నారు.సోమవారం మండలపరిధిలోని జలాల్‌పురం, రాఘవాపురం గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లా డుతూ ప్రధాని మోడీ పదేండ్ల కాలంలో బూటకపు వాగ్దానాలు చేసి ప్రజలపై మోయలేని భారాలు మోపిందని విమర్శిం చారు.దళితులు. గిరిజనులు. ఆదివాసీలపై ఉక్కుపాదం మోపిందన్నారు.దళిత మహిళలకు రక్షణ లేకుండా పోయిందని ,అత్యాచారాలు జరిపిన వారికి దండలేసే సంస్కృతి కాషాయానికే చెల్లిందన్నారు.అవకాశవాద పార్టీలైన బీజేపీ, బీఆర్ఎస్,కాంగ్రెస్‌లను ఓడించి సీపీఐ(ఎం) అభ్యర్థి జహంగీర్‌కు ఓటేసి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి గుమ్మడవెల్లి ఉప్పలయ్య, కేవీపీఎస్ రాష్ట్ర నాయకులు కొమ్ము విజయ్‌కుమార్, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎం. రాంబాబు, సీపీఐఎం మండల కమిటీ సభ్యులు కడెం లింగయ్య, వనం సోమయ్య, కొమ్మునాగార్జున, భిక్షమాచారి తదితరులు పాల్గొన్నారు.



శ్రీకాంత్ కుటుంబానికి రూ.25 వేల ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-కోదాడరూరల్

జాతీయ రహదారిపై ఇటీవల కాలంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మండల పరిధిలోని చిమిర్యాల గ్రామానికి చెందిన జిల్లా శ్రీకాంత్ కుటుంబాన్ని పరామర్శించి గఫూర్ మేస్త్రి, వల్లపు దాసు సురేష్ యూత్ ఆధ్వర్యంలో ఆ కుటుంబానికి రూ.25వేల ఆర్థికసాయం చేసి ఆ కుటుంబానికి బాసటగా నిలిచారు.అంతేగాక భవిష్యత్‌లో ఆ కుటుంబానికి అండగా నిలబడతానని వాగ్దానం చేశారు.కరోనా సమయంలో కూడా చిమ్మిర్యాల గ్రామానికి వంద క్వింటాల బియ్యం ఉప్పులు, పప్పులు నిత్యవసర వస్తువులు పంపిణీ చేశారు.. ఈ కార్యక్రమంలో జానకి నెల్లూరు నాగేశ్వరరావు,రావూరి రాజేంద్ర, రాయలఉపేంద్ర, అశ్రఫ్, వంకాయలపాటి మోహన్‌రావు, నల్లపాటి మల్లికార్జునరావు, తదితరులు పాల్గొన్నారు.

చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని గెలిపించాలి

నవతెలంగాణ-మద్దిరాల

కాంగ్రెస్ భువనగిరిఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని మద్దిరాల గ్రామ పార్టీ అధ్యక్షుడు నలమాస ఉపేందర్ కోరారు.సోమవారం మండల నాయకులు వల్లపు రమేష్‌తో కలిసి చామలను గెలిపించాలని కోరుతూ స్థానిక పార్వతి రామలింగేశ్వరస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎల్లు అశోక్‌రెడ్డి, గజ్జి యాకయ్య, మెడిదల అనిల్, చామకూరి శ్రీను,రాంపాక వెంకన్న, మందుల వెంకన్న, నాగెల్లి నాగరాజు, బత్తుల ఏసేపు, జక్కి కోటేశ్, భూతం రమేశ్, మిడిదలసాయి, ఎరుకలి ఎంకన్న, పాక లింగయ్య, గజ్జి సోమయ్య, గద్ద శ్రీను, పెద్దూరి అశోక్, నాగెల్లి వెంకన్న పాల్గొన్నారు.



క్యామ మల్లేశ్‌ను గెలిపించాలని విస్తృత ప్రచారం

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మండలం వెలిశాల గ్రామంలో బీఆర్ఎస్ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి క్యామ మల్లేష్ కారు గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఆ పార్టీ నాయకులు ఉపాధిహామీ కూలీలను కోరారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు సంకేపల్లి రఘునందన్‌రెడ్డి ,బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షుడు కల్లెట్లపల్లి శోభన్‌బాబు,మండల నాయకులు దూపటి రవీందర్,మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్ కుమార్, ఎస్టీ సెల్ అధ్యక్షులు యాకుబ్‌నాయక్, గ్రంథాలయ చైర్మెన్ మోడెపు సురేందర్,బీఆర్ఎస్ నాయకులు తెడ్డు భాస్కర్,పొన్నం వెంకన్న,బర్ల వెంకన్న,సర్పంచ్లు ఆకుల వీరయ్య,రవి నాయక్,దేవానాయక్,కోఆప్షన్ సభ్యులు మౌలానా,కొమ్ము భిక్షం,గ్రామశాఖ అధ్యక్షుడు నాగరాజు,సూరి గౌడ్, స్టాలిన్,సికిందర్,మంగు, రతిష్,తదితరులు పాల్గొన్నారు.



ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండల పరిధిలోని లింగాల గ్రామంలో ఎవ్వరు మరణించినా పది వేలు ఆర్థిక సహాయం అందజేస్తానని ఇచ్చిన మాట ప్రకారం నిరుపేద కుటుంబానికి చెందిన సిద్ధపంగి తిరుపమ్మ వడదెబ్బతో గత నాలుగు రోజుల క్రితం మరణించగా విషయం తెలుసుకొని మృతురాలి కుమార్తె పిచ్చమ్మకు అదే గ్రామానికి చెందిన దొంగరి గోపి పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని సోమవారం అందచేశారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సహాయం చేయటం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో రణపంగ దుర్గయ్య, జార్జి, సురేష్, ప్రేమ్, రాములు తదితరులు పాల్గొన్నారు.

మతోన్మాద బీజేపీ,అవినీతి కాంగ్రెస్‌లకు గుణపాఠం చెప్పండి

నవతెలంగాణ-తుంగతుర్తి

కరువు తెచ్చిన కాంగ్రెస్‌కు ఈనెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని బీఆర్ఎస్ మండలఅధ్యక్షులు తాటికొండ సీతయ్య డిమాండ్ చేశారు.బీఆర్ఎస్ భువనగిరి ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్ గెలుపు కోసం సోమవారం మండలపరిధిలోని వెలుగుపల్లి,కేశవాపురం,బోడబండ, రాజన్నతండాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడారు.ఈ మేరకు కార్మిక,కర్షక వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న మతోన్మాద బీజేపీని ఓడించాలని కోరారు.కేసీఆర్‌ప్రభుత్వం ఉన్నప్పుడు కరెంటు సక్రమంగా ఉండేదని, రైతుబంధు,కల్యాణలక్ష్మీ, కేసీఆర్ కిట్ లాంటి ఎన్నో సంక్షేమపథకాలు అమలు చేసిందని గుర్తు చేశారు.కానీ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ఏ ఒక్కటి రాకుండా చేసిందని విమర్శించారు.6 గ్యారంటీల హామీ ఇచ్చి అధికారంలోకి రాగానే హామీల అమలు చేయడం లేదని ఆరోపించారు.రాష్ట్రంలో హస్తం పాలన అస్తవ్యస్తంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ఎంపీపీ మట్టపల్లి శ్రీశైలం యాదవ్, జిల్లా నాయకులు రాములుగౌడ్,వెలుగుపల్లి ఎంపీటీసీ మట్టపల్లి కవితాకుమార్,తుంగతుర్తి పట్టణ అధ్యక్షులు గోపగాని శ్రీనివాస్,గోపగానివెంకన్న,లకావత్ యాకునాయక్,పూర్ణానాయక్, వెంకట్, మల్యాల రాములు, గుడిపాటివీరయ్య, దాసు, తునికి సాయిలు,మోదాల పరమేష్ పాల్గొన్నారు.



రఘువీర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

నవతెలంగాణ-చివ్వెంల

వామపక్ష పార్టీలు బలపరిచిన, నల్లగొండ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి, కుందూరు రఘువీరారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సీపీఐ మండల కార్యదర్శి, ఖమ్మంపాటి రాము, పిలుపునిచ్చారు. సోమవారం చివ్వెంల మండల కేంద్రంలో, నిర్వహించిన ఆ పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, ఖమ్మంపాటి అంతయ్య, రేగటి లింగయ్య, పొదిల లింగయ్య, ఐతరాజ లింగయ్య, రామలింగం, తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారుల సంక్షేమానికి కృషి: చామల



నవతెలంగాణ-భువనగిరి

మత్స్యకారుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి తెలిపారు. సోమవారం స్థానిక దీప్తి హెూటల్‌లో మత్స్యకారుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన 100రోజుల లోపే ఫిషరీస్ కార్పొరేషన్ ఏర్పాటు చేసిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి భువనగిరి పార్లమెంట్ నియోజక వర్గ కో ఆర్డినేటర్ బాల లక్ష్మి,యాదాద్రి భువనగిరి జిల్లా చైర్మన్ ధర్మరాజు, వైస్ చైర్మన్ జానకి రాములు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిట్టల రాజు, నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల చైర్మన్లు అధ్యక్షులు కార్యదర్శులు పాల్గొన్నారు.

చిరుమర్తి ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ-రామన్నపేట

బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పోతరాజు సాయికుమార్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పాల్గొని ఇంటింటికి వెళ్లి కారు గుర్తుకు ఓటు వేసి క్యామ మల్లేష్ ను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. అనంతరం జనం పల్లి గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పోచబోయిన మల్లేశం, నాయకులు కన్నెబోయిన బలరాం, బందెల రాములు, నీల దయాకర్, కంభంపాటి శ్రీనివాస్, బొక్క మాధవరెడ్డి, ఎంపీటీసీలు గొరిగే నరసింహ, వేమవరం సుధీర్ బాబు, ఎండి అమేర్, సాల్వేరు అశోక్, ఎస్.కె చాంద్, జాడ సంతోష్, మిర్యాల మల్లేశం, లవణం రాము, బాలగోని శివ, బొడ్డు అల్లయ్య రామిని లక్ష్మణ్, ఎండి అజాజ్, జాలా అమరేందర్ రెడ్డి, బాసాని రాజు, గాలి రాము, ఎండి రహిమాన్, కోక్కు సాయి ఉన్నారు.

దేశ విచ్ఛిన్నకర శక్తులను ఓడించాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు తీగల సాగర్



నవతెలంగాణ-ఆలేరుటౌన్

భువనగిరి పార్లమెంటు ఎన్నికల్లో సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి జహంగీర్‌ను గెలిపించి, దేశ విచ్ఛిన్నకర శక్తులను ఓడించాలని, ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు తీగల సాగర్, సీఐటీయూ నాయకులు ఈశ్వర రావు అన్నారు. ఆలేరు పట్టణంలో ఆదివారం రాత్రి పట్టణ కార్యదర్శి ఎంఏ ఇక్బాల్‌తో కలిసి బస్టాండ్ పరిసర కాలనీలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆటో కార్మికులను కలిశారు. పలు వార్డుల్లో సిపిఐఎం పార్టీ పార్లమెంట్ అభ్యర్థి ఎండి జహంగీర్ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తు మీద ఓట్లు వేసి గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బస్టాండ్ ఆవరణలో ఆటో కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ 35 సంవత్సరాలుగా రైతులు, కార్మికులు, కర్షకులు పేదలు ఎదుర్కొంటున్న సమస్యలపై అలుపెరుగని పోరాటం నిర్వహించిన చరిత్ర జహంగీర్ దని పేర్కొన్నారు. జిల్లాలోని మూసి జలాల మురికి నీరుతో అవస్థలు పడుతున్న ప్రజలకు మూసిని శుద్ధి చేయాలని, మన ప్రాంతానికి గోదావరి జలాలు అందించాలని, ఆలేరు ప్రాంతానికి సాగు, తాగునీరు అందించే గంధ మల్ల రిజర్వాయర్ నిర్మాణం చేపట్టాలని అనేక పోరాటాలు నిర్వహించి ప్రజల మన్ననలు పొందారని గుర్తు చేశారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ పడుతున్న మిగతా అభ్యర్థులకు ఎక్కడ ప్రజలతో సంబంధాలు లేవని, ఒకసారి పార్లమెంట్ సభ్యుడిగా ఉండి ఈ ప్రాంత అభివృద్ధికి ఏమి కృషి చేయని వారు పార్టీ మార్చి మళ్లీ ఎన్నికల్లో నిలబడ్డారని, ఇంకో పార్టీకి చెందిన వ్యక్తి వ్యాపారవేత్తగా ఉండి, ప్రజలతో సంబంధాలు లేకుండా, ప్రజల బాధలు తెలవకుండా ఈరోజు ఓట్లు వచ్చాయని ప్రజల మధ్యకు వచ్చారని చెప్పారు. అలాంటి అభ్యర్థులకు ఓట్లు వేస్తే ,మన ఓటుతో గెలిచి వాళ్ళ వ్యాపారాలు చక్కబెట్టుకోవడం, వందల కోట్లను వేల కోట్లుగా మార్చుకోవడం తప్ప జనానికి ఏమీ లాభం లేదని వివరించారు. నిరంతరం ప్రజల కోసం పోరాటాల నిర్వహించే కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే ప్రజల జీవితాలను మారే పరిస్థితులు వస్తాయని అన్నారు.సుత్తి కొడవలి నక్షత్రానికి ఓటు వేయాలని పలు కాలనీలలో కోరగా, ఈసారి సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి జహంగీర్ సుత్తి కొడవల నక్షత్రం గుర్తుపై ఓటు వేస్తామని ప్రజలు ఎంతో ఉత్సాహంగా చెప్పారని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు ఘనగాని మల్లేష్, చేన్న రాజేష్, కాసుల నరేష్, భువనగిరి గణేష్, వడ్డేమాన్ విప్లవ్, ఆటో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



బీజేపీ హయాంలో మహిళలపై పెరిగిన దాడులు

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యురాలు టి.జ్యోతి
- బోనమెత్తి ప్రచారం చేసిన సీపీఐ(ఎం) ఎంపీ అభ్యర్థి జహంగీర్

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

పదేండ్ల బీజేపీ పాలనలో మహిళల మీద దాడులు పెరిగాయని, ఈ ఎన్నికల్లో మతోన్మాద బీజేపీని ఓడించి మహిళా హక్కుల రక్షణ కోసం సీపీఐ(ఎం) పార్లమెంట్ అభ్యర్థి ఎండి జహంగీర్‌ను గెలిపించాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టి జ్యోతి పిలుపునిచ్చారు. సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం పంతంగి గ్రామంలో సీపీఐ(ఎం) అభ్యర్థి జహంగీర్ బోనమెత్తుకుని ప్రచారం నిర్వహించారు. అనంతరం జ్యోతి మాట్లాడారు. బీజేపీ ప్రభుత్వ హయాంలో బీజేపీ పాలిత రాష్ట్రాలలో మహిళల మీద దాడులు పెరిగి నిరంతరం ఎలాంటి దారుణాలు ఎదుర్కోవాల్సి వస్తుందోనని మహిళలు భయంతో బతుకుతున్నారని, ప్రధానంగా దేశానికే పేరు తెచ్చే మహిళా రెజ్లర్లను అవమానపరిచిన బ్రిజ్ భూషణ్‌సింగ్‌ను వదిలేసి మహిళా రెజ్లర్లను అవమానపరిచిన ఘనత బీజేపీకే చెల్లుతుందని విమర్శించారు. ఈ నేపథ్యంలో కేంద్రంలో బీజేపీ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ ప్రతి ఎన్నికల్లో ప్రజలను మోసం చేసే వాగ్దానాలు ఇస్తూ ఓట్లు దండుకుంటున్నారని తెలిపారు. కుంట్లగూడెం గ్రామంలో రాష్ట్ర కమిటీ సభ్యులు పైళ్ల ఆశయ్య మాట్లాడుతూ నిరంతరం పేద ప్రజల సమస్యల పట్ల అవగాహన ఉన్న మునుగోడు నియోజకవర్గ సమస్యలను అధ్యయనం చేసిన అనేక పోరాటాలు నడిపిన సీపీఐ(ఎం) పార్లమెంట్ అభ్యర్థి ఎండి జహంగీర్‌కు ప్రజలు తమ అమూల్యమైన ఓటేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బూరుగు కష్టారెడ్డి, మండల కార్యదర్శి గంగదేవి సైదులు డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేశ్, జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేశ్, శాఖ కార్యదర్శి అంతటి అశోక్ ,మండల కార్యదర్శివర్గ సభ్యులు చీరిక సంజీవరెడ్డి, రాగీరు కిష్టయ్య, తడుకమోహన్, బొడిగే లింగస్వామి, గంగదేవిస్వామి, సబిత, కంచర్ల రాజు, జంగిలి కష్ణ, జంగిలి మహేష్ పాల్గొన్నారు.



సీపీఐ(ఎం) విస్తృత ప్రచారం

నవతెలంగాణ-మోటకొండూర్

భువనగిరి పార్లమెంటు సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి జహంగీర్‌ని గెలిపించాలని కోరుతూ మండల కేంద్రంలో మండుటెండలను సైతం లెక్కచేయకుండా గ్రామంలో విస్తృత స్థాయిలో సీపీఐ(ఎం) కార్యకర్తలు, నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మండల కార్యదర్శి బోలగాని జయరాములు, మండల కమిటీ సభ్యులు భోగ రమేష్, కొల్లూరు ఆంజనేయులు, కొల్లూరు సుధాకర్, దుంప సుదర్శన్, బాల్ద విజయలక్ష్మి, బందెల పోచయ్య మరియు ప్రజానాట్యమండలి కళాకారులు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి

- బార్ కౌన్సిల్ వైస్‌చైర్మన్ కె.సునీల్‌గౌడ్

నవతెలంగాణ-చౌటుప్పల్

న్యాయవాదుల సమస్యల పరిష్కారం కోసం కృషిచేస్తానని బార్ కౌన్సిల్ వైస్‌ఛైర్మన్ కె.సునీల్‌గౌడ్ తెలిపారు. సోమవారం చౌటుప్పల్ బార్ అసోసియేషన్‌ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూనియర్ న్యాయవాదులకు ప్రభుత్వం ఇస్తున్న ఆర్థిక సహకారం కోసం పోరాడుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఉడుగు శ్రీనివాస్‌గౌడ్, కార్యదర్శి రాపోలు వేణు, సహాయకార్యదర్శి జెల్ల రమేశ్, స్పోర్ట్స్ అండ్ కల్చర్ సెక్రటరీ మక్తాల్ నర్సింహ, లైబ్రరీ సెక్రటరీ నర్రి స్వామి, న్యాయవాదులు ఎలమోని శ్రీనివాస్, బాల్యం వెంకటాచలం, దాచేపల్లి చంద్రబాబు పాల్గొన్నారు.

వడ్డెర సంఘం మండల అధ్యక్షునిగా రవి

నవతెలంగాణ-రామన్నపేట



మండల కేంద్రానికి చెందిన యువజన నాయకులు పల్లపు రవిని తెలంగాణ వడ్డెర సంఘం రామన్నపేట మండల అధ్యక్షులుగా నియమిస్తూ సోమవారం తెలంగాణ వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శివరాత్రి అయిలమల్లు ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా పల్లపు రవి స్థానిక విలేకరులతో మాట్లాడారు. యాదాద్రి అధ్యక్షుడు పీట్ల ఆంజనేయులు, జిల్లా ఉపాధ్యక్షుడు గొలుసుల కొండయ్య, జిల్లా యూత్ కార్యదర్శి దండుగుల శివరంజని లకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు.



'కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం'

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని కాంగ్రెస్ మండల అధ్యక్షులు పాక మల్లేశం డిసిసి ఉపాధ్యక్షులు సామ మధుసూదన్ రెడ్డి అన్నారు, సోమవారం కాంగ్రెస్ పార్టీ భువనగిరి ఎంపీ అభ్యర్థి శ్యామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కొరకు మండల పరిధిలో ఆయా గ్రామాలలో ఉపాధి హామీ కూలీలతో.. ఇంటింటి ప్రచారం నిర్వహించి సందర్భంగా వారు మాట్లాడారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో శ్యామల కిరణ్ కుమార్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో సామ మోహన్ రెడ్డి సామ రవీందర్ రెడ్డి సుర్వి వెంకటేశం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

జహంగీర్ రోడ్డు షోను విజయవంతం చేయండి

నవతెలంగాణ-చౌటుప్పల్

నేడు చౌటుప్పల్ పట్టణకేంద్రంలో భువనగిరి పార్లమెంట్ సీపీఐ(ఎం) అభ్యర్థి ఎమ్‌డి.జహంగీర్ రోడ్డు షోను విజయవంతం చేయాలని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎమ్‌డి.పాషా సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం ఉదయం 7 గంటలకు పట్టణకేంద్రంలోని కందాల రంగారెడ్డి స్మారక భవనం నుండి రోడ్డు షో ప్రారంభమవుతుందని తెలిపారు. రోడ్డు షోలో సీపీఐ(ఎం) కార్యకర్తలు, కార్మికులు, యువకులు, వ్యవసాయ కార్మికులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రోడ్డు షోకు ముఖ్య అతిథిగా పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు ఎమ్.ఎ.బేబీ పాల్గొంటారని తెలిపారు.

11న బైక్ ర్యాలీని విజయవంతం చేయండి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య

నవతెలంగాణ-వలిగొండ

ఈనెల 11వ తేదీన సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ఎండి జహంగీర్ గెలుపును కోరుతూ భువనగిరి జిల్లా కేంద్రంలో నిర్వహించే బైక్ ర్యాలీని విజయవంతం చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజులు పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సమావేశం ఏలే కృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో నారి ఐలయ్య, మాటూరి బాలరాజులు మాట్లాడుతూ సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంటు అభ్యర్థి జహంగీర్ గెలుపు కోరుతూ ఈనెల 11వ తేదీ రోజున ఉదయం 11 గంటలకు భువనగిరి జిల్లా కేంద్రంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. సీపీఐ(ఎం) నాయకులు, కార్యకర్తలు అభిమానులు, కార్మికులు పెద్ద సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య సీపీఐ(ఎం) మండల కార్యదర్శి సిర్పంగి స్వామి మండల కార్యదర్శి వర్గ సభ్యులు తుర్కపల్లి సురేందర్, మెరుగు వెంకటేశం,కూర శ్రీనివాస్,కల్యూరి రామచందర్ మండల కమిటీ సభ్యులు మొగిలిపాక గోపాల్, కర్ణ కంటి యాదయ్య, కవిడే సురేష్, భీమనబోయిన జంగయ్య పాల్గొన్నారు.



వలిగొండరూరల్: మండల పరిధిలోని వర్కట్‌పల్లి గ్రామంలో సీపీఐ(ఎం) ఎంపీ అభ్యర్థి జహంగీర్ గెలుపును కోరుతూ సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంతరం రైతులు, వ్యవసాయ కూలీలు, కార్మికుల సమస్యలపై పోరాడుతున్న జహంగీర్‌ను గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఇప్పటిదాకా జరిగిన అనేక ఆందోళనలో సిపిఐ(ఎం) పార్టీ అగ్ర భాగాన నిలిచిందని భవిష్యత్తులో జహంగీర్ గెలిస్తే ప్రజలకు భువనగిరి కేంద్రంగా అందుబాటులో ఉంటారని తెలిపారు. ఈ ప్రచార కార్యక్రమంలో సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరు బాలరాజు, మండల కార్యదర్శి సిర్పంగి స్వామి శాఖ కార్యదర్శి, మెట్టు రవీందర్ రెడ్డి నాయకులు, గూడూరు బుచ్చిరెడ్డి, చేగూరి రాములు ఎస్ఎఫ్ఐ మండల నాయకులు వేముల జ్యోతిబసు తదితరులు పాల్గొన్నారు.

అధికారం కోసం బీజేపీ మతవిద్వేషాలు



- సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు మూడ్ శోభన్ నాయక్

నవతెలంగాణ-బీబీనగర్

దేశంలో మళ్ళీ అధికారంలోకి రావలని ప్రయత్నిస్తున్న బీజేపీ ప్రజల మధ్య మత విద్వేషాలు రెచ్చగొట్టే ప్రసంగాలు చేస్తుందని సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు మూడ్ శోభన్ నాయక్, వంగూరి రాములు అన్నారు. సోమవారం భువనగిరి పార్లమెంటు సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి జహంగీర్ గెలుపు కోరుతూ ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని మండలంలోని వెంకిర్యాల గ్రామంలో నిర్వహించినారు. సందర్భంగా వారు మాట్లాడుతూ బీజేపీ గత పదేండ్ల కాలంలో దేశాన్ని చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు తెలియజేస్తూ ఓట్లు అభ్యర్థించాలి తప్ప ముస్లిం లపై విషప్రచారం మానుకోవాలని ఆయన అన్నారు. ముస్లిం మైనార్టీలు పేదరికం ,నిరుద్యోగం, నిరీక్షణ, వెనుకబాటుతనం వంటి సమస్యలతో సతమవుతున్నారని అనేక ప్రభుత్వ నివేదికలు చెబుతున్నాయని ఇవి ఏమి పట్టించుకోకుండా వాస్తవాలను మరుగపరచి బిజెపి మైనారిటీలపై అబద్దాలతో అసత్యాలతో విషప్రచారం చేస్తున్నదని బిజెపి వైఖరిని దుయ్యబట్టారు. బిజెపి అధికార దాహంతో ప్రజల మధ్య చిచ్చుపెడుతూ లౌకికవాదాన్ని, మతసామరస్యాన్ని, దెబ్బతీస్తున్నదని అన్నారు. లౌకిక ప్రజాస్వామ్య విలువలను రక్షించుకోవడానికి బిజెపిని గద్దెదించాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని మోడీ నియంతృత్వం నుండి ప్రజలు కాపాడుకోవాలని ఆయన కోరారు. భువనగిరి పార్లమెంటు స్థానాంలో కమ్యూనిస్టులను గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్, మండల్ నాయకులు బండారు శ్రీరాములు, టంటం వెంకటేష్, సయ్యద్ ఉమార్, గ్రామ శాఖ కార్యదర్శి చింతల సుబ్బారెడ్డి, అంజయ్య, సత్యానారాయణ, భోగిని బాలయ్య, మేకల అంజయ్య, వీరయ్య ,భత్తుల చంద్రయ్య, రామస్వామి, మహేష్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

మోడీ పాలనలో పేదరికం తగ్గింది

- బీజేపీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా

నవతెలంగాణ-చౌటుప్పల్

దేశంలో మోడీ పదేండ్ల పాలనలో పేదరికం తగ్గిందని బీజేపీ జాతీయ అధ్యక్షులు జేపీ.నడ్డా అన్నారు. సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని తంగడపల్లిలోని ముష్కు మధుసూదన్‌రెడ్డి ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాల మైదానంలో భువనగిరి పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్‌కు మద్దతుగా నిర్వహించిన బహిరంగసభలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రపంచంలో భారత్ ఐదవ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా మారిందన్నారు. దేశ రాజకీయ సంస్కృతిని మోడి మార్చేశారని తెలిపారు. ప్రజాస్వామ్యానికి మోడి సరికొత్త అర్థం చెప్పారన్నారు. మోడి మళ్లీ అధికారంలోకి వస్తే మూడవ ఆర్థిక వ్యవస్థ ఖాయమన్నారు. మోడి హయాంలో దేశం నెంబర్ వన్‌గా ఎదుగుతుందన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కుల రాజకీయాలు



చేస్తున్నాయన్నారు. భువనగిరి పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్ కమలం పువ్వు గుర్తుకు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ సభలో నాయకులు కాసం వెంకటేశ్వర్లు, రామచందర్‌రావు, చాడ సురేశ్‌రెడ్డి, ప్రభారి పాపారావు, దోనూరి వీరారెడ్డి, గూడూరు నారాయణరెడ్డి, పాశం భాస్కర్, బొక్క నర్సింహారెడ్డి, దశ్వంత్‌రెడ్డి, నారాయణ, శ్రీను, బందారపు లింగస్వామి, దూడల బిక్షంగౌడ్, రమణగోని శంకర్, కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, బిక్షమాచారి, వెంకటేశంగౌడ్ పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) అభ్యర్థి జహంగీర్‌ను గెలిపించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఎమ్‌డి.పాషా

నవతెలంగాణ-చౌటుప్పల్

భువనగిరి పార్లమెంట్ సీపీఐ(ఎం) అభ్యర్థి ఎమ్‌డి.జహంగీర్‌ను గెలిపించాలని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎమ్‌డి.పాషా, నందిపాటి మనోహర్‌లు తెలిపారు. సోమవారం మున్సిపల్ కేంద్రంలోని 14,16,17,20 వార్డుల్లో జహంగీర్‌ను గెలిపించాలని కోరుతూ ఆ పార్టీ నాయకులు ముమ్మరంగా ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ కరపత్రాలు పంపిణీచేశారు. అనంతరం వారు మాట్లాడుతూ 35 సంవత్సరాలుగా జహంగీర్ సీపీఐ(ఎం)లో కొనసాగుతూ పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం సమరశీల పోరాటాలు నిర్వహించారన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కారం చేసేందుకు జహంగీర్ ఎంతో కృషిచేస్తున్నారని తెలిపారు. జహంగీర్‌కు యువకులు, మహిళలు, వృద్ధుల నుండి మంచి ఆదరణ లభిస్తుందన్నారు. అన్ని వర్గాల ప్రజలు సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓట్లు వేసి జహంగీర్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు దండ అరుణ్‌కుమార్, ఆకుల ధర్మయ్య, బత్తుల లక్ష్మయ్య, భావండ్లపల్లి స్వామి, బొడ్డు రాజు, కొత్త సత్తయ్య, బత్తుల దాసు, ఎమ్‌డి.జానీ, మహేశ్ పాల్గొన్నారు.



ఆలేరుటౌన్ : సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ఎండి జహంగీర్‌ను గెలిపించాలని కోరుతూ ఆలేరు పట్టణంలో సోమవారం క్రాంతి నగర్, రైల్వే గేట్ ప్రాంతంలో సోమవారం సీపీఐ(ఎం) నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి పిఎసిఎస్ మాజీ డైరెక్టర్ మోరిగాడి చంద్రశేఖర్, సిఐటియు నాయకులు మోరిగాడి రమేష్ ,గణగాని మల్లేష్, వడ్డేమాను బాలరాజు, మోరిగాడి లక్ష్మణ్ ,ప్రచార కార్యదర్శి ప్రభాకర్, మూడేళ్ల ఉపేందర్, ఎండి అమీర్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు

నవతెలంగాణ-రాజాపేట

మండలంలోని కాల్వపల్లి గ్రామం బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు కాకల్ల రఘు, ఇతర నాయకులు సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నెమిలే మహేందర్ గౌడ్, కిసాన్ సెల్ రాష్ట్ర కార్యదర్శి బుడిగే పెంటయ్య, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఇంజ నరేష్, కాల్వపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు కాకల్ల శ్రీకాంత్, సీనియర్ నాయకులు, కళ్లెం పాండు గౌడ్, ఇంజ శ్రీ రాములు, ఇంజ బాబు, చేర్యాల నాగయ్య , కళ్లెం గణేష్, కళ్ళెం వెంకటేష్, కాకల్ల సుధాకర్, కాకల్ల లింగం, కళ్లెం బంటి, మరీయు మండల నాయకులు కాల్వపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ-ఆలేరుటౌన్

భువనగిరి పార్లమెంటు బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్ గెలుపును కోరుతూ ఆలేరు పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేష్, వార్డు అధ్యక్షులు కొంచెం శంకర్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వారివెంట కొలుపుల హరినాథ్, వార్డు కౌన్సిలర్ బేతి రాములు, బింగి రవి, పిఏసిఎస్ వైస్ చైర్మన్ చింతకింది చంద్రకళ మురళి, ఎండి ఫయాజ్, టింకు, భరత్, మహేష్, రేగుల బిక్షపతి ఉన్నారు. ఆరో వార్డు బహదూర్‌పేటలో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ సెక్రెటరీ జనరల్ కుండే సంపత్, వార్డ్ కౌన్సిలర్ రాయపురం నరసింహులు, వార్డు అధ్యక్షులు వస్పర్ బాలయ్య, రైతుబంధు అధ్యక్షులు కూళ్ల వెంకటేష్, యూత్ అధ్యక్షులు పల్లె మహేష్, నాయకులు కూళ్ల శ్రీశైలం, బండ్రు చందు, బీద నీ మహేష్, చిన్నం వెంకటేష్ పాల్గొన్నారు. బిఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి క్యామ మల్లేశం గెలుపు కోరుతూ, పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఆలేరు మున్సిపాలిటీ పరిధి లోని 4వ వార్డులో కుతాటి అంజన్ కుమార్, చింతల్ బస్తి శ్రీశైలం ఆ పార్టీ కార్యకర్తలతో కలిసి ప్రచారం నిర్వహించారు గెలిపించాలని కోరారు

రాజాపేట: మండలంలోని బేగంపేట గ్రామంలో, బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి క్యామ మల్లేశం గెలుపు కోసం సోమవారం బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి భోగ హరినాథ్ ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడారు. ఈ ప్రచారంలో గ్రామ శాఖ అధ్యక్షులు నీల బాలకృష్ణ, తాజా మాజీ సర్పంచ్ పంబ కరుణాకర్, ఎంపీటీసీ లేగల శ్రీలత నరసింహులు, మంత్రాల సుమన్, చిగురు రా గణేష్, బాగు పాట బాలరాజ్, తోట మల్లేష్, జిల్లా ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

నవదంపతులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-రాజపేట

మండల కేంద్రానికి చెందిన మంచాల రఘు పద్మ దంపతుల కుమారుడు కోడలు ప్రత్యూష్ యుగల నూతన దంపతులను ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆశీర్వదించారు. రాజపేటలోని మంచాల భద్రయ్య కవిత నివాస గృహంలో నిర్వహించిన విందు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మంచాల వీరేశం, పద్మ,రాకేష్, ప్రియాంక, శివ, పవన్, ప్రణయ్, మంచాల రఘు, పద్మ, మంచాల భద్రయ్య,కవిత రాజాపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్, నమిల కేదారి, సందుల బాలరాజు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అందెం సంజీవరెడ్డి పాల్గొన్నారు.

నిస్వార్థ సేవకురాలు చింతల గండమ్మ

నవతెలంగాణ-బీబీనగర్



తాను పట్టిన ఎర్రజెండాను విడనాడకుండా చనిపోయేంతవరకు పార్టీ కోసం ప్రజల కోసం పనిచేసిన నిస్వార్థ సేవకురాలు చింతల గండమ్మ అని సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు మూడ్ శోబన్ నాయక్, వంగూరి రాములు అన్నారు. సోమవారం నాడు వెంకిర్యాల గ్రామంలో చింతల గండమ్మ 10వ వర్ధంతి సందర్భంగా సభ నిర్వహించి మాట్లాడారు. గండమ్మ జీవితమంతా పేదల కోసం దారా పోసిన కమ్యూనిస్టు యోదురాలని తాను నమ్మిన సిద్ధాంతం కోసం ఏనాడు రాజీపడని వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్, మండల్ నాయకులు బండారు శ్రీరాములు, టంటం వెంకటేష్, సయ్యద్ ఉమార్, గ్రామ శాఖ కార్యదర్శి చింతల సుబ్బారెడ్డి, అంజయ్య, సత్యనారాయణ, భోగిని బాలయ్య, మేకల అంజయ్య, వీరయ్య ,భత్తుల చంద్రయ్య, రామస్వామి, మహేష్, నరేష్, పాల్గొన్నారు.

సీపీఐ(ఎం)తోనే నియోజకవర్గ అభివృద్ధి

- ఆ పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు

నవతెలంగాణ-మోత్కూర్

భువనగిరి నియోజకవర్గంలో సీపీఐ(ఎం) ఎంపీ అభ్యర్థి ఎండీ జహంగీర్ గెలుపుతోనే అభివృద్ధి జరుగుతుందని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు అన్నారు. ప్రజలు ఆలోచించి సీపీఐ(ఎం) అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. సోమవారం మోత్కూర్ మండలం ముషిపట్ల గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడారు. దశబ్ద కాలంగా బునాదిగాని కాల్వ, సాగు నీరు అందించే అనేక ప్రాజెక్టులు పూర్తి కాలేదని, పాఠశాలల్లో, ప్రభుత్వ హాస్పటల్‌లలో సరియైన స్సిబ్బంది లేక, ప్రజలు ఇబ్బందులకు గురౌతున్నారని అన్నారు. నియోజక వర్గంలోని బునాది గాని కాల్వ, గందమళ్ళ, బస్వపురం, ప్రాజెక్ట్ లు పూర్తి చేసి, సాగునీరు అందించాలని, బీబీనగర్ ఏమ్స్ లో, పూర్తి స్థాయిలో సిబ్బందినీ నియమించి, ప్రజలకు సేవలు అందించాలని, అనేక ఉద్యామాలు నిర్వహించటమే కాక, మూసి ప్రక్షాలన చేపట్టాలని ప్రభుత్వంపై వత్తిడి తెచ్చేందుకు పాదయాత్ర చేసిన,పోరాట చరిత్ర కలిగిన సిపిఎం పార్టీ అభ్యర్థి జాహంగిర్ ను గెలిపిస్తే, సమస్యలు పరిస్కారం కావడంతో పాటు, నియోజక వర్గం అబివృద్ధి జరుగుతుందని, ప్రజలు సుత్తి కొడవలి నక్షత్రం గుర్తు పై ఓట్లు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని, కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, పాటి శ్రీనివాస్ రెడ్డి, పిట్టల చంద్రయ్య, పైళ్ల రాంరెడ్డి పాల్గొన్నారు.

ఉపాధికూలీలతో కలిసి కరపత్రాలు విడుదల



నవతెలంగాణ-ఆలేరుటౌన్

మండలంలోని గోలన్ కొండ గ్రామంలో సోమవారం ఉపాధిహామీ కూలీలతో కలిసి, వ్యవసాయ కార్మిక సంఘం గ్రామ శాఖ ఆధ్వర్యంలో సోమవారం కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ఎండి జహంగీర్ గెలిపించి పార్లమెంటుకు పంపాలన్నారు. అన్ని పార్టీల వారు రంగులు మారుస్తున్నా.. జహంగీర్ మాత్రం ఒకే పార్టీలో ఉండి నిజాయితీగా నిస్వార్థంగా పనిచేస్తూ ఉపాధి కూలీల కోసం కూలి రేట్ల కోసం ఉపాధి డబ్బులు రాకపోతే ఉద్యమాలు నిర్వహిస్తున్న వ్యక్తి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘీ రాజు, కార్యదర్శి సుధాకర్, చిట్యాల సుందర్, రాస రమేష్, తీగల వెంకటేష్, బాకీ ఐలయ్య పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన కౌన్సిలర్లు



నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల పట్టణ కేంద్రానికి చెందిన 9వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ బెల్లిసత్తయ్య, పదవ వార్డు కౌన్సిలర్ సిలువేరు మౌనిక శేఖర్, సోమవారం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీరేశం కౌన్సిలర్లకు చిట్యాల పట్టణంలో కాంగ్రెస్ బలోపేతానికి, భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్‌రెడ్డి గెలుపు కోసం కృషి చేయాలని సూచించారని తెలిపారు. వారి వెంట పార్టీలో చేరిన వారిలో నల్ల మహేందర్‌రెడ్డి ,చింతపల్లి భిక్షం తదితరులు ఉన్నారు.

మతతత్వ బీజేపీని ఓడించండి

- బీజేపీప్రభుత్వంలో మహిళలకు, మైనారిటీలకు రక్షణ నిల్
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డిసుధాకర్‌రెడ్డి



నవతెలంగాణ-నల్లగొండటౌన్

కార్మిక, రైతు ,ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ ప్రజల మధ్య చీలికలు చేస్తున్న మతతత్వ బీజేపీని ఓడించాలని సీపీఐఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం నల్గొండ పట్టణంలోని ఓ ప్రయివేట్‌ఫంక్షన్ హాల్‌లో ఆ పార్టీ పట్టణ విస్తృతస్థాయి సమావేశం పట్టణ కార్యదర్శి ఎండి సలీం అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు కారు చౌకగా అమ్మేస్తూ దేశ సార్వభౌమత్వాన్ని తాకట్టు పెడుతున్న బీజేపీని పార్లమెంట్ ఎన్నికల్లో చిత్తుచిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు.కార్పొరేట్ వ్యవసాయ విధానాన్ని తీసుకురావాలని చేస్తున్న కుట్రలను చేదిస్తూ ఢిల్లీలో రైతాంగ ఉద్యమం జరుగుతున్న కాలంలో కాల్పులు జరిపి రైతులను పొట్టన పెట్టుకున్నారని విమర్శించారు.వామపక్ష పోరాటాల ఫలితంగా ఏర్పడిన ఉపాధి హామీ చట్టాన్ని నిధులు తగ్గించి నిర్వీర్యం చేయడానికి కుట్ర చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.బీజేపీ ప్రభుత్వంలో మహిళలకు, మైనారిటీలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. ఉద్యోగ అవకాశాలు లేక ఉన్న ఉద్యోగాలను పోవడానికి కారణమైందన్నారు.విద్యా వైద్యంలో కార్పొరేట్ విధానాన్ని అవలంబిస్తూ బడాపారిశ్రామికవేత్తలకు అనుకూలంగా వ్యవహరిస్తున్న బీజేపీని ఓడించాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో భువనగిరి, మిగతా 16 చోట్ల ఇండియా కూటమి అభ్యర్థులు గెలిపించాలని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ పిలుపుమేరకు నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గంలో రఘువీర్‌రెడ్డి గెలుపు కోసం సీపీఐ(ఎం) కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు శంకర్ నాయక్ మాట్లాడుతూ బీజేపీని ఓడించి ఇండియా కూటమిని కేంద్రంలో అధికారంలోకి రావడానికి వామపక్షాల సహకారం ఎంతో అవసరమన్నారు.ఈ సమావేశంలో సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సయ్యద్ హాశం, సీనియర్ నాయకులు ఊట్కూరి నారాయణరెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గుమ్ముల మోహన్ రెడ్డి, మున్సిపల్ చైర్మెన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, వైస్‌చైర్మెన్ అబ్బగోని రమేష్‌గౌడ్,సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు దండెంపల్లి సత్తయ్య , పుచ్చకాయల నర్సిరెడ్డి, తుమ్మల పద్మ, కుంభం కృష్ణారెడ్డి, అద్దంకి నరసింహ, మైల యాదయ్య, దండెంపల్లి సరోజ, మధుసూదన్ రెడ్డి,ఎస్‌కే. మహబూబ్ అలీ, గాదె నర్సింహ, భూతం అరుణ, పాక లింగయ్య, సలివోజు సైదాచారి, ఆకిటి లింగమ్మ మారగోని నగేష్,గుండాల నరేష్ మారయ్య, యాదయ్య,గౌతమ్‌రెడ్డి, దండెంపల్లి దశరథ,రుద్రాక్ష యాదయ్య, అన్నబిమోజీ పద్మ, తెలకలపల్లి శ్రీను,బుజ్జమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా వ్యతిరేకులను ఓడించాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు స్త్కైలాబ్ బాబు



నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

పార్లమెంట్ ఎన్నికల్లో వ్యతిరేకులైన బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులను ఓడించి నిత్యం ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తున్న సీపీఐ(ఎం) అభ్యర్థి జహంగీర్‌ని గెలిపించాలని ఆ పార్టీ రాష్ట్ర నాయకులు స్కైలాబ్ బాబు కోరారు. సోమవారం మండలంలోని వాయిల్లపల్లి గ్రామంలో నిర్వహించిన ఇంటింటి ప్రచార కార్యక్రమంలో ఆయన స్థానిక నాయకులతో కలిసి పాల్గొన్నారు. భువనగిరిలో పెట్టుబడిదారులు, ప్రజా ఉద్యమాలకు మధ్య ఎన్నికలు జరుగుతున్నాయన్నారు. నూటికి 70 శాతంగా ఉన్న పేదలందరూ ప్రజా ఉద్యమాల వైపు నిలబడి సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటేయాలని కోరారు.పేదల పక్షాన పోరాడే నాయకుడిని గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రజలపైనే ఉందన్నారు. సీపీఐ(ఎం) అభ్యర్థి జహంగీర్ గత 35 ఏండ్ల నుండి ప్రజా సమస్యల పరిష్కారం కోసం చేపట్టని ఉద్యమాలు లేవన్నారు.ఇతర పార్టీల అభ్యర్థులకు వ్యాపారాలు,వ్యాపకాలు ఉన్నాయన్నారు. జహంగీర్‌కు ప్రజా సమస్యల పరిష్కారమే ఏజెండా అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు జి శ్రీనివాసచారి, మండల కార్యవర్గ సభ్యులు చింతకాయల నర్సింహ, గ్రామ శాఖ కార్యదర్శి కుక్కల అంజయ్య, నాయకులు చింతకాయల సత్తయ్య, లింగస్వామి, కొళ పుల్లయ్య, ఎంపల్ల మారయ్య, పొదిల నరసింహ, పర్వబోయిన అంజయ్య, చిలువేరు గాలయ్య, చింతకాయల నరసింహ, గుంటోజు బ్రహ్మ చారి, కుక్కల సాయి, ఖమ్మం జిల్లా నాయకులు సత్యనారాయణ రెడ్డి, టి.ప్రవీణ్ పాల్గొన్నారు.

గిరిజనులకు 12 శాతం రిజర్వేషన్ కాంగ్రెస్‌తోనే సాధ్యం

- మాజీమంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి



నవతెలంగాణ-చివ్వెంల

గిరిజనులకు 12 శాతం రిజర్వేషన్ కల్పించడం కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని మాజీ మంత్రి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలపరిధిలోని మున్యానాయక్‌తండా, రాజు తండా, పాండ్యనాయక్ తండా, మోదిన్‌పురం, తిమ్మాపురం, చందుపట్ల గ్రామాల్లో కాంగ్రెస్ నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డి గెలిపించాలని ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడితే పదేళ్లలో తెలంగాణ రాష్ట్రానికి ఒరిగిందేమీ లేదన్నారు.అధికారంలోకి వస్తే విదేశాల్లో ఉన్న నల్లధనాన్ని తీసుకువచ్చి ప్రతి ఒక్కరి ఖాతాలో రూ. 15 లక్షలు వేస్తామన్న ప్రధాని మోడీ హామీ ఏమైందని ప్రశ్నించారు. ప్రతి సంవత్సరం నిరుద్యోగ యువతకు కోసం భర్తీ చేస్తామన్న రెండు కోట్ల ఉద్యోగాలు ఏమయ్యాయన్నారు. కార్పొరేట బీజేపీ ప్రభుత్వానికి పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.కల్లబొల్లి మాటలతో అధికారంలోకి వచ్చిన టిఆర్ఎస్ తెలంగాణ ప్రజలను మోసం చేసిందన్నారు. .తెలంగాణ రాష్ట్రం తెచ్చింది ఇచ్చింది ముమ్మాటికీ కాంగ్రెస్ పార్టీనే తెలంగాణ వస్తే మొదటి ముఖ్యమంత్రి దళితుని చేస్తానన్న కేసీఆర్ ఆయనే గద్దెనెక్కి కూర్చున్నాడని తెలిపారు. పదేళ్ల టిఆర్ఎస్ పాలనలో రైతులకు రుణమాఫీ, డబుల్ బెడ్ రూం, దళితులకు మూడు ఎకరాలు వంటి హామీలు ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. ఈ కార్యక్రమాల్లో ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, రాష్ట్ర నాయకులు వేనారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు వీరన్న నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వాసుదేవరావు, సీనియర్ నాయకులు గోదాల రంగారెడ్డి, మాజీ జెడ్పీటీసీ చింతమల్ల రమేష్, మున్సిపల్ కౌన్సిలర్లు ఎలిమినేటి అభినయ్, జహీర్,జిల్లా నాయకులు వెన్న మధుకర్‌రెడ్డి, కొండపల్లి దిలీప్ ,నంద్యాల సోమిరెడ్డి, ఎల్కనర్సిరెడ్డి ముద్దవెంకన్న, అనంతుల సైదులు, వేముల చిన్న, వెంకన్న పాల్గొన్నారు.

రఘువీర్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలి



- తెలంగాణ పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్‌చైర్మెన్ పటేల్ రమేశ్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

లోకసభ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డిని రాష్ట్రంలోనే అత్యధిక మెజార్టీతో గెలిపించాలని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, తెలంగాణ పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మెన్ పటేల్ రమేష్‌రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక 25వ వార్డులోని ముత్యాలమ్మ దేవాలయంలో ఆయన ప్రత్యేకపూజలు నిర్వహించిన అనంతరం జరిగిన ప్రచార కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.రాజ్యాంగ పరిరక్షణ తో పాటు దేశంలో ప్రజాస్వామ్య పునరుద్ధరణ కోసం ఎన్నికల్లో ఇండియా కూటమి గెలవాల్సిన అవసరం ఉందన్నారు.5 గ్యారంటీలు ఇచ్చిన కాంగ్రెస్‌కు ఓటేస్తారా లేక గాడిద గుడ్డు ఇచ్చిన మోడీకి ఓటేస్తారా అని ఆయన ప్రశ్నించారు.అసెంబ్లీ ఎన్నికలలో ఇచ్చిన 6 గ్యారంటీలలో, 5 గ్యారెంటీలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. అదేవిధంగా కేంద్ర ఎన్నికల మేనిఫెస్టో లో 5 న్యాయ హామీలు ఖచ్చితంగా అమలు చేసి తీరుతామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు షఫీఉల్లా,వెలుగు వెంకన్న,నాయకులు గట్టు శ్రీను,జానకిరాములు, జ్యోతికరుణాకర్, యాటవెంకన్న, శ్రీదేవి, భాస్కర్ రావు,దేవేందర్, వాసు,బైరబోయిన శ్రీనివాస్, లింగానాయక్ తదితరులు పాల్గొన్నారు.

నిజమైన చాయ్‌వాలాను గెలిపించండి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కల్లూరి మల్లేశం



నవతెలంగాణ-మోటకొండూర్

నిజమైన చాయ్‌వాలా భువనగిరి పార్లమెంటు సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి జహంగీర్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కల్లూరి మల్లేశం, జిల్లా కమిటీ సభ్యులు బొలగాని జయరాములు ప్రజలను కోరారు. సోమవారం మోటకొండూరు పట్టణ కేంద్రంలో సీపీఐ(ఎం) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ప్రదర్శన ర్యాలీ తీస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్ననాటి నుండి చాయ్ హోటల్లో పనిచేస్తూ ప్రజా సమస్యల పైన పనిచేసిన వ్యక్తిగా గ్రామ ప్రజల ఆధ్వర్యంలో సర్పంచ్గా గెలిచిన వ్యక్తిగా ఎండి జహంగీర్ గత 35 ఏండ్లుగా అనేక ప్రజా ఉద్యమాలు నిర్వహించిన చరిత్ర ఉన్నదని అందుకే నిజమైన చాయవాలగా పనిచేసిన ఎండి జహంగీర్‌ను గెలిపించాలని వారు కోరారు. కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రతి ఒక్కరి బ్యాంక్ అకౌంట్లో 15 లక్షలు వేస్తానని సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని వాగ్దానాలు ఇచ్చినప్పటికి అమలు చేయలేదని నిత్యం నిత్యవసర ధరల రేట్లు పెంచుతూ ప్రజల నడ్డి విరుస్తున్నారని అందుకే బిజెపికి తగిన గుణపాఠం చెప్పాలని కష్టజీవుల పక్షాన పోరాడే కమ్యూనిస్టు పార్టీని గెలిపించాలని ఎర్రజెండాను ఆదరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ కార్యదర్శి భోగ రమేష్ పార్టీ మండల కమిటీ సభ్యులు ఆంజనేయులు, కొల్లూరు సుధాకర్, దుంప సుదర్శన్ బాల్ద విజయలక్ష్మి, బందెల పోచయ్య వంగపల్లి సాయిలు, ప్రజానాట్యమండలి నాయకులు బోడ హనుమంతు మరియు ప్రజానాట్యమండలి కళాకారులు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

వినియోగదారుల మన్ననలు పొందాలి



- ఎమ్మెల్యే వేముల వీరేశం

నార్కట్‌పల్లి :బాలాజీ ఏజెన్సీస్ వారు వినియోగదారులకు కావాల్సిన గృహోపకరణాలను అందుబాటులో ఉంచి వినియోగదారుల మన్ననలు పొందాలని. నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం. పేర్కొన్నారు.మండలకేంద్రంలో సోమవారం నూతనంగా ఏర్పాటు చేసిన బాలాజీ ఏజెన్సీస్‌ను ఆయన ప్రారంభించారు.ఆ ఏజెన్సీప్రొప్రైటర్ పర్నే శ్రీనివాస్‌రెడ్డి భాగస్వామ్యులు మామిడి వెంకట రెడ్డి, యానాల పద్మారెడ్డి, శ్రీధర్‌రెడ్డి ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు బత్తుల ఉషయ్య, పట్టణ అధ్యక్షులు భరత్, మాజీ జెడ్పీటీసీ సత్తయ్య, ఎంపీటీసీ పాశం శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచులు నరేందర్‌రెడ్డి, మల్లేష్, దాసరి రాజు, మాజీ ఉపసర్పంచ్ వడ్డే భూపాల్‌రెడ్డి, సత్యనారాయణ, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మతోన్మాద బీజేపీని ఓడించాలి



- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు

నవతెలంగాణ-తుంగతుర్తి

దేశ సమైక్యత,సమగ్రత కోసం వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థి ఎండి జహంగీర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు పిలుపునిచ్చారు.సోమవారం మండలపరిధిలోని వెలుగుపల్లి గ్రామంలో జహంగీర్ గెలుపుకోసం ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడారు. కులాలు, మతాల పేరుతో ప్రజలను విచ్ఛిన్నం చేస్తూ,వారి మధ్య వైషమ్యాలు సృష్టిస్తున్న ఆర్ఎస్ఎస్, బీజేపీని ఓడించాలని కోరారు. మోడీ ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు ఊడిగం చేస్తూ కార్మిక వ్యతిరేకవిధానాలు అవలంబించిందని,కార్మికహక్కులను కాలరాసిందని విమర్శించారు.మతం పేరుతో మతోన్మాదాన్ని రెచ్చగొట్టి,కార్మికవర్గ ఐక్యతకు భంగం చేస్తూ యాజమాన్యాలకు ప్రయోజనం కలిగించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ అనుసరించిన విధానాల వల్ల ఆర్థిక అసమానతలు పెరిగాయని,అసంఘటితరంగ కార్మికులకు కనీస వేతనహక్కులు అమలుకు నోచుకోలేదన్నారు.భారత రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని, కార్మికులహక్కులను కాపాడుకోవాలంటే జహంగీర్‌ను గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం రాష్ట్ర కార్యదర్శి ధర్మానాయక్, జిల్లా కమిటీ సభ్యులు బుర్రశ్రీనివాస్, గడ్డం ఎల్లయ్య, ముత్తయ్య, వెంకయ్య, సోమయ్య పాల్గొన్నారు.

ఉర్దూ మీడియం సమ్మర్ క్యాంపును వినియోగించుకోవాలి

ఆలేరుటౌన్ :ఆలేరు పట్టణంలో నిర్వహిస్తున్న ఉర్దూ మీడియం సమ్మర్ క్యాంపును మైనార్టీ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని షేక్ జానీ మియా, షేక్ హనీఫ్ ఆలేరు పట్టణంలో సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. నెల రోజులు నిర్విరామంగా కొనసాగే ఉర్దూ మీడియమ్ సమ్మర్ క్యాంపుకి ఆలేరు మండలంలోని ముస్లిమ్ విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొంటున్నారని తెలియజేశారు.



ఈవీఎం కమిషనింగ్ ప్రక్రియ పారదర్శకంగా పూర్తి చేయాలి

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకట్రావు

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ఈవీఎమ్స్ కమిషనింగ్(బ్యాలెట్ పేపర్ అనుసంధానం) ప్రక్రియ అప్రమత్తంగా పూర్తి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.వెంకట్రావు అధికారులను ఆదేశించారు.సోమవారం సూర్యాపేట ఏఎంసీ మార్కెట్‌యార్డ్‌లో సూర్యాపేట నియోజకవర్గానికి సంబంధించి ఈవీఎమ్స్ కమిషనింగ్, మాక్‌పోల్ విధానాన్ని కలెక్టర్ పరిశీలించి మాట్లాడారు. జిల్లాలో అన్ని నియోజకవర్గాల పరిధిలో ఎన్నికల సంఘం నిబంధనల మేరకు ఈవీఎమ్స్ కమిషనింగ్ ప్రక్రియ అలాగే మాక్‌పోల్ అప్రమత్తంగా చేపట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వేణుమాధవ్, తహసీల్దార్లు శ్యామ్‌సుందర్‌రెడ్డి, కృష్ణయ్య మహేందర్‌రెడ్డి, ఎస్ఎల్ఎం టీపీ వెంకటేశ్వర్లు, ఎన్నికల సిబ్బంది, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపు కోసం ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-హుజూర్‌నగర్

హుజూర్‌నగర్ పట్టణపరిధిలోని రెండు మూడు వార్డులలోనూ, మండలపరిధిలోని అమరవరం గ్రామంలో బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి గెలుపు కోసం సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి, బీఆర్ఎస్ పట్టణ కార్యదర్శి బెల్లంకొండ నాగేశ్వర్‌రావు మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందన్నారు.గ్రామాలలో కనీసం తాగునీరు, విద్యుత్‌ను కూడా సరఫరా చేయడం లేదన్నారు. సాగర్ ఆయకట్టు పరిధిలోని రైతులకు రెండో పంటకు నీరు ఇవ్వకపోవడం వల్ల రైతులు పెద్దఎత్తున నష్టపోయారన్నారు.ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మెన్ కాంసెట్ వెంకటేశ్వర్లు,మాజీ సర్పంచ్ గుజ్జుల సుజాతఅంజిరెడ్డి,లింగారెడ్డి,అట్లారెడ్డి, దూబసైదులు, అన్నంరాజశేఖర్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, తండు సాయిరాం, నగేశ్‌రాథోడ్, చంటి, పుష్ప,భిక్షం తదితరులు పాల్గొన్నారు.

సెమిస్టర్ పరీక్షలు వాయిదా వేయాలి

- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర గర్ల్స్ కో కన్వీనర్ కుంచం కావ్య

నవతెలంగాణ-నల్లగొండటౌన్

మహాత్మా గాంధీ యూనివర్సిటీ పరిధి నాగార్జున డిగ్రీ కళాశాల ఉమెన్స్ కాలేజీ పరిధిలోని అన్ని సెమిస్టర్ పరీక్షలు వాయిదా వేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర గర్ల్స్ కో-కన్వీనర్ కుంచం కావ్య డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలో భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ కళాశాల వసతి గృహాల విద్యార్థుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో ఎండల తీవ్రత రోజుకు పెరుగుతున్న పరిస్థితి ఉందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నల్లగొండ జిల్లాలో ఎండలు ఎక్కువగా ఉన్నాయని, రెడ్ అలెర్ట్ ప్రకటించారని, వసతి గృహంలో ఉండే విద్యార్థులు అన్ని అద్ద భవనాలు కావడంతో రేకుల వేడికి తట్టుకోలేక అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.ఎండలు మండుతుంటే యూనివర్సిటీ విద్యాశాఖ అధికారులు విద్యార్థుల ప్రాణాలు తీస్తారని తెలిపారు.రాష్ట్రంలో ఇప్పటికీ అనేకమంది వడదెబ్బకు గురై సుమారు 30 మంది దాకా చనిపోయారని అందులో మండల విద్యాశాఖ అధికారి ఎంఈఓ ఉండడం జరిగిందన్నారు.విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని నల్లగొండ జిల్లా పరిధిలోని అన్ని డిగ్రీ కళాశాల విద్యార్థుల పరీక్షలను వాయిదా చేయాలని, లేనిపక్షంలో కలెక్టర్ ఆఫీస్ ముందు ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.



'కాంగ్రెస్ అభ్యర్థి చామలను గెలిపించండి'

నవతెలంగాణ-భువనగిరిఅర్బన్

కాంగ్రెస్ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణకుమార్ రెడ్డిని గెలిపించాలని మాజీ మున్సిపల్ చైర్మెన్ బర్రె జహంగీర్ అన్నారు. సోమవారం భువనగిరి పట్టణంలోని జంఖన్ గూడెం, రాజేందర్ నగర్, ఇందిరానగర్, కమ్యూనికంత, ఓల్డ్ రాంనగర్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడారు. భువనగిరి కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉడత రమేష్, సిరిపంగ నాగరాజు, కూర శివ, గోపే శివ, ఉట్కూరి భరత్ గౌడ్, కూర నాగేందర్, సిరిపంగ ఆంజనేయులు, కుర్మ సుధాకర్, బత్తుల బాబు పాల్గొన్నారు.



ఓటుహక్కుపై కార్మికులకు అవగాహన

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకొని ఓటరు చైతన్యం కోసం నిర్వహిస్తున్న స్వీప్ ప్రచార కార్యక్రమంలో భాగంగా సోమవారం వంగపల్లిలోని అపికెమ్ కెమికల్ ఫ్యాక్టరీ ఇండస్ట్రియల్ వర్కర్స్‌తో ఓటు హక్కుపై అవగాహనా కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఓ యంఎ క్రిష్ణన్, అడిషనల్ డిఆర్‌డిఓ శ్రీనివాస్, అసిస్టెంట్ డైరెక్టర్ ఇండస్ట్రీస్ డిపార్ట్మెంట్ భారతి, అపికెమ్ ఇండస్ట్రీ సిబ్బంది, కార్మికులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
మంగళవారం | మే 07. 2024 | www.navatelangana.com

కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాలకు సంక్షేమఫలాలు

కోదాడరూరల్:కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందుతాయని టీపీసీసీ డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి,మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని ప్రమీల అన్నారు. కాంగ్రెస్ నల్గొండపార్లమెంట్ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ పట్టణంలో కాంగ్రెస్ నాయకులు సోమవారం గడప,గడపకు ప్రచారాన్ని ప్రారంభించారు.ముందుగా తమ్మరలో గల సీతారామచంద్రస్వామి దేవాలయంలో ప్రత్యేకపూజ కార్యక్రమాలు నిర్వహించి పట్టణంలోని 1,2,3వ వార్డుల్లో ప్రచారం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు.చేతి గుర్తుకు ఓటేసి ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు.ఈ కార్యక్రమంలో పీసీసీ డెలిగేట్ చింతకుంట్ల. లక్ష్మీనారాయణ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ సామినేని. ప్రమీల, వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, డీసీసీ ఉపాధ్యక్షులు పారా సీతయ్య, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు వంగవీటి రామారావు, చింతలపాటి శ్రీనివాసరావు, బషీర్,కౌన్సిలర్ గంధంయాదగిరి, సీనియర్ నాయకులు సోందుమియా, చంద.నిర్మల, బాల్‌రెడ్డి, మాతంగిబసవయ్య, పాలూరి సత్యనారాయణ, సైదిబాబు, మౌలాలి,ఎం.సత్యనారాయణ, మట్టపల్లి శ్రీను,ఎర్రయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజాగొంతుక మహమ్మద్ జహంగీర్‌ను గెలిపించండి

నవతెలంగాణ-చిట్యాలటౌన్

ప్రజా సమస్యలు పరిష్కరించడంలో విఫలమైన బీజేపీని ఓడించి ప్రజాగొంతుక, సీపీఐ(ఎం) భువనగిరి ఎంపీ అభ్యర్థి ఎండి..జహంగీర్‌ను గెలిపించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యురాలు అరుణ జ్యోతి విజ్ఞప్తి చేశారు.చిట్యాల మండలం పెద్ద కాపర్తి గ్రామంలో సోమవారం ఉపాధి హామీ పనులు చేసే కూలీలను కలిసి ఓట్లు అభ్యర్థించారు.అనంతరం మాట్లాడుతూ మణిపూర్ మహిళల ఘటనకు కేంద్ర ప్రభుత్వం, ప్రధాని మోడీ పూర్తి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. దేశంలో రోజూ మహిళల పై దాడులు,దౌర్జన్యాలు, అత్యాచారాలు, హత్యలు జరుగుతున్నా వాటిని నియంత్రించే శక్తి మోడీకి లేనందున పార్లమెంటు ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ మాట్లాడుతూ కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను అమలు చేస్తున్న బీజేపీని ఓడించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) గ్రామ శాఖ కార్యదర్శి కొత్త మీనయ్య, వివిధ ప్రజా సంఘాల నాయకులు కృష్ణయ్య, యాదమ్మ, పార్వతమ్మ, మంగమ్మ, జ్యోతి, చంద్రమ్మ, లక్ష్మి, నర్సింహ, రాములు, తదితరులు పాల్గొన్నారు.

మతోన్మాద బీజేపీని ఓడించండి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

నవతెలంగాణ-చిట్యాలటౌన్

మతోన్మాద,నియంతృత్వ, ప్రజావ్యతిరేక బీజేపీని చిత్తుచిత్తుగా ఓడించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం పిలుపునిచ్చారు. నల్లగొండ జిల్లా చిట్యాల మండలకేంద్రంలో సోమవారం ఆయన 'నవతెలంగాణ'తో మాట్లాడుతూ భువనగిరి పార్లమెంట్‌కు పోటీ చేస్తున్న సీపీఐ(ఎం)అభ్యర్థి ఎండి.జహంగీర్ నిరంతరం ప్రజల మధ్య ఉంటూ ప్రజల కోసం పనిచేసే నాయకుడిగా గుర్తింపు ఉందన్నారు. దేశంలో మోడీ ప్రభుత్వం మతం, కులం పేరుతోనే ఓట్ల రాజకీయాలు చేస్తుంది తప్ప, అభివృద్ధి విషయంలో మార్పు లేదన్నారు.అదానీ అంబానీల ఆస్తులు భారీగా పెరిగాయని,పేదవాళ్ల మరింత పేదలుగా తయారయ్యారని



ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యావసర వస్తువుల ధరలు పెంచడంలో బీజేపీ ప్రభుత్వం పోటీ పడుతున్నదని విమర్శించారు. ఈనెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న సీపీఐ(ఎం) అభ్యర్థి జహంగీర్ ను అత్యధిక ఓట్లతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.సీపీఐ(ఎం) కేంద్రక కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు మాట్లాడుతూ ఇతర పార్టీ అభ్యర్థుల కంటే సీపీఐ(ఎం) అభ్యర్థి పూర్తి కాలం ప్రజా సంబంధాలతో ఉండి, ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్న జహంగీర్‌ను గెలిపించాల్సిందిగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, మండల నాయకులు శీలా రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ, బీఆర్ఎస్‌ల మాయమాటలు నమ్మొద్దు

- మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

బీజేపీ, బీఆర్ఎస్‌ల మాయమాటలను ప్రజలు నమ్మవద్దని,ఆ రెండు పార్టీలు ఒకటేనని మాజీ మంత్రి, సీఎల్పీ మాజీ నేత కుందూరు జానారెడ్డి, ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా సోమవారం కొండమల్లేపల్లి పట్టణంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల రోడ్ షోలో ఆయన మాట్లాడారు.పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ రాష్ట్రం అప్పుల పాలైందన్నారు.ఎన్నికలకు ముందు ప్రజలకిచ్చిన హామీలను కేసీఆర్ అమలు చేయలేదని ఆరోపించారు.కేసీఆర్ అహంకార ధోరణితో రాష్ట్ర సంపదను దోచుకున్నారు తప్ప రాష్ట్ర ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే ప్రజలకు సంక్షేమ పథకాలు అందాయన్నారు.కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మతతత్వ రాజకీయాలు చేస్తూ రాజ్యాంగాన్ని మార్చే యోజనలో ఉందన్నారు.తద్వారా ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, బీసీ బడుగు,బలహీన వర్గాలకు నష్టం జరిగే ప్రమాదం ఉందన్నారు. ఈ రెండు పార్టీలకు కూడా ప్రజలు ఓట్లు వేయవద్దని కోరారు.వీలైనంత త్వరలో దేవరకొండ నియోజకవర్గం డిండి,నక్కలగండి, పెండ్లిపాకల ప్రాజెక్టు పనులు త్వరలో పూర్తి చేసి మూడు లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తామని తెలిపారు.ఈనెల 13న జరిగే ఎంపీ ఎన్నికల్లో తన తనయుడు కుందూరు రఘువీర్‌రెడ్డి చేయి గుర్తుకు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీంరెడ్డి, కొండమల్లేపల్లి ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్ దూదిపాల వేణుధర్‌రెడ్డి, వైస్ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు,కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఊట్కూరు వేమన్‌రెడ్డి, సీపీఐ(ఎం) నాయకులు కంబాలపల్లి ఆనంద్, కొండమల్లేపల్లి మాజీ సర్పంచ్ కుంభం శ్రీనివాస్‌గౌడ్, జెడ్పీటీసీ సలహాదారుడు పసునూరి యుగంధర్‌రెడ్డి, సిరాజ్‌ఖాన్, మాజీ



ఎంపీటీసీ బొడ్డుపల్లి సైదులు, ఎంపీటీసీ జగన్‌నాయక్, ఇస్లావత్ శంకర్‌నాయక్, ఆయా గ్రామాల మాజీ సర్పంచులు గడ్డం శ్రీరాములు, భీంసింగ్, ఇస్లావత్ రాకేష్‌నాయక్, బొడిగె శంకర్‌గౌడ్, కొండమల్లేపల్లి మాజీ ఉపసర్పంచ్ గంధం సురేష్, మంగ్యా నాయక్, ఏకుల సురేష్,ఖైసర్‌ఖాన్, వసుకుల బక్కలయ్య, సుధాకర్ పాల్గొన్నారు.



జహంగీర్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలి

- సీపీఐ(ఎం) జాతీయ నాయకులు సాయిబాబు

నవతెలంగాణ-భువనగిరి

సీపీఐ(ఎం) భువనగిరి అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఎండి జహంగీర్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని సీపీఐ(ఎం) జాతీయ నాయకులు సాయిబాబు పిలుపునిచ్చారు. సోమవారం భారత ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం, లౌకిక రాజ్యాంగ హక్కుల కోసం, సామాజిక న్యాయం కోసం, దేశ ఆర్థిక స్వావలంబన కోసం జరిగే కీలకమైన ఎన్నికల్లో ప్రజలు బీజేపీని ఓడించి సీపీఐ(ఎం)ను గెలిపించాలని ఆ పార్టీ జాతీయ నాయకులు సాయిబాబా పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక సుందరయ్య భవన్, భువనగిరిలో భువనగిరి నియోజకవర్గ బాధ్యుల సమావేశం సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ అధ్యక్షతన జరుగగా.. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సాయిబాబా హాజరై మాట్లాడారు. ప్రభుత్వ రంగాన్ని బలహీనపరిచి 20 కోట్ల నిరుద్యోగాన్ని బిజెపి పెంచిందని ఘాటుగా విమర్శించారు. మోడీ సర్కార్ మళ్లి గ్యారెంటీ అని ఈ ఎన్నికల్లో బోగస్ ప్రచారం నిర్వహించడాన్ని నిరసించారు. అత్యంత ప్రాధాన్యత కలిగిన ఈ పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని చిత్తుగా ఓడించాలని సీపీఐ(ఎం) అభ్యర్థి జహంగీర్‌కు ఓట్లు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు భాస్కర్, రాష్ట్ర కమిటీ సభ్యులు జె.వెంకటెష్, కొండమడుగు నర్సింహ, రాష్ట్ర నాయకులు మూడు శోభన్ నాయక్, ఆశలత, మాధవి,రాములు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, దాసరి పాండు, జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ, మాయ కృష్ణ , పగిళ్ల లింగారెడ్డి , ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు, సిపిఎం నాయకులు పల్లెర్ల అంజయ్య, ప్రసాదం విష్ణు పాల్గొన్నారు.

వరకట్న వేధింపులతో వివాహిత ఆత్మహత్య !

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్

అదనపు వరకట్నం వేధింపులతో ఓ వివాహిత ఆత్మహత్య చేసుకున్న ఘటన మండల పరిధిలోని యాదగిరిపల్లి సమీపంలో చోటుచేసుకుంది. సిఐ రమేష్, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. గడిపే యాదగిరిగుట్ట మున్సిపల్ పరిధిలోని యాదగిరి పల్లి ఎస్సీ కాలనీకి చెందిన బూడిద యాదయ్య దేవమ్మ దంపతుల కూతురు గడిపే నాగమణి(25)ని జనగాం జిల్లా జనగామ మండలం నాగారం గ్రామానికి చెందిన గడిపే సాయిలు జానమ్మ దంపతుల కుమారుడు గడపే ప్రవీణ్‌తో 2020లో వివాహం జరిపించారు. వారికి ఒక కుమారుడు వర్షన్(3), ఒక కూతురు లక్ష్మీ ప్రసన్న(9 నెలలు) పిల్లలు ఉన్నారు. వివాహం జరిగిన ఏడాది నుంచి అదనపు కట్నం తేవాలని భర్త గడిపే ప్రవీణ్, అత్త జానమ్మ, మామ సాయిలు ప్రతిరోజు వేధిస్తున్నారని కుటుంబ సభ్యులతో తెలిపిందని తెలిపారు. గత శుక్రవారం తన అత్తగారి ఇంటి నుంచి పిల్లలతో వచ్చి తల్లిదండ్రుల వద్ద ఉన్నది. శారీరక మానసిక వేధింపులు తట్టుకోలేక యాదగిరి పల్లి ఊరు పక్కనే గల బావిలో దూకి ఆత్మహత్యకు పాల్పడిందని తెలిపారు. గ్రామస్తులు కుటుంబ సభ్యులు పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని ఆమెను బయటకు తీసి హుటాహుటిన భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించారు. వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించి మృతి చెందిందని తెలిపారు. ఇద్దరు పసి పిల్లలు తల్లికోసం ఏడుస్తుండడంతో కుటుంబ సభ్యుల, గ్రామస్తులు దు:ఖంలో మునిగిపోయారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

పోలింగ్ కేంద్రాల వద్ద చేదోడు వాదోడుగా ఉండాలి

చిలుకూరు:ఎంపీ ఎన్నికలలో పోలింగ్‌కేంద్రాల వద్ద అధికారులకు చేదోడువాదోడుగా పని చేయాలని ఎస్ఐ సురభి రాంబాబు అన్నారు. సోమవారం మండలకేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఆశావర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితర కింది స్థాయి ఉద్యోగులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎంపీ ఎన్నికలలో పోలింగ్‌కేంద్రాలలో ఉన్న అధికారులకు ఓటర్లకు అనుసం ధానంగా పనిచేస్తూ పోలింగ్ విజయవం తానికి సహకరించాలని కోరారు పోలింగ్ కేంద్రాల వద్ద ఏ విధంగా నడుచుకోవా లనే విషయంపై పలురకాల సూచనలు సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గిరిబాబు, ఏఎస్సై వెంకటేశ్వర్లు, ఆశావర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు

లింకు డాక్యుమెంట్లు పోయినవి

నేను అనగా చిల్లా నరేష్ తండ్రి: కృష్ణయ్య ఖమ్మం జిల్లా దంసలాపురం గ్రామ నివాసిని ఖమ్మం రెవెన్యూ పరిధిలోని 6188/2011, 2433/2013 గల లింకు డాక్యుమెంట్లు కోదాడ పట్టణంలో బస్టాండ్ వద్ద నుండి జిరాక్స్ సెంటర్ వద్దకు నడుచుకుంటూ వెళ్తున్న క్రమంలో నా ఇల్లుకు సంబంధించిన లింకు డాక్యుమెంట్లు పోయినవి కావున దొరికినవారు సెల్:9182678762 నెంబర్ ను సంప్రదించాల్సిందిగా కోరుతున్నాము.

ఉపాధికూలీలకు రోజుకు రూ.400 కాంగ్రెస్ భరోసా

- ఎమ్మెల్యే వేముల వీరేశం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



గ్రామీణ ప్రాంత ప్రజలు వేరే ప్రాంతాలకు పనుల కోసం వలస వెళ్లకుండా ఉన్న ఊరిలోనే పని చేసుకునే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉపాధి హామీచట్టాన్ని ప్రవేశపెట్టిందన్ని ప్రస్తుత పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేయగానే కూలీలకు రోజుకు 400 రూపాయలు అందే విధంగా ఉపాధి హామీ చట్టం సవరణ చేస్తుందని ఎమ్మెల్యే వేముల వీరేశం కూలీలకు భరోసా కల్పించారు. మండల కేంద్రంలోని పెద్ద చెరువులో ఉపాధి హామీ చట్టం పని ప్రదేశంలో. సోమవారం ప్రస్తుత పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ భువనగిరి అభ్యర్థి చామల కిరణ్ కుమార్‌రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని. కూలీల ను కోరారు. కేంద్రంలో రాహుల్‌గాంధీ ప్రభుత్వం ఏర్పాటైతే కొలతలతో సంబంధం లేకుండా ప్రతి ఉపాధికూలీకి 400 రూపాయలు వచ్చే విధంగా చర్యలు తీసుకుంటుందన్నారు. పదేండ్లుగా బీజేపీ ప్రభుత్వం ఉపాధిహామీ చట్టానికి తూట్లు పొడిచిందని నిర్వీర్యం చేసిందన్నారు.కాంగ్రెస్ లౌకిక పార్టీ అని, అన్ని వర్గాలకు భరోసా అని చెప్పారు. ఈ ప్రచార కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షులు బత్తుల ఉషయ్య, మాజీ జెడ్పీటీసీ దూదిమెట్ల సత్తయ్య, ఎంపీటీసీ పాశం శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచులు పుల్లెంల అచ్చాలు, స్రవంతి, నాయకులు సట్టు సత్తయ్య రాధారపు విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

13 మంది... 16 సెట్ల నామినేషన్లు



నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల శాసనమండలి ఉప ఎన్నిక నామినేషన్లలో భాగంగా 5 వ రోజైన సోమవారం 13 మంది అభ్యర్థులు 16 సెట్ల నామినేషన్లను దాఖలు చేశారు. ములుగు రెవెన్యూ అదనపు కలెక్టర్, వరంగల్, ఖమ్మం, నల్గొండ శాసనమండలి పట్టభద్రుల నియోజకవర్గంఅసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి సీహెచ్.మహేందర్‌జీకి వీరు నామినేషన్లను సమర్పించారు.సోమవారం నామినేషన్లు సమర్పించిన వారిలో తెలుగుదేశం పార్టీ నుండి ముంద్ర మల్లికార్జునరావు 2 సెట్ల నామినేషన్లను, ధర్మసమాజ్ పార్టీ నుండి బరిగల దుర్గాప్రసాద్ మహారాజ్ 1 సెట్ నామినేషన్, బీఆర్ఎస్ నుండి ఆనుగుల రాకేష్ 1 సెట్, నేషనల్ నవక్రాంతి పార్టీ అభ్యర్థిగా కర్ని రవి 1 సెట్ నామినేషన్ దాఖలు చేశారు . స్వతంత్ర అభ్యర్థులుగా పులిపాక సుజాత 2 సెట్ల నామినేషన్లు, చీదల్ల వెంకట సాంబశివరావు 1 సెట్, చీదల్ల ఉమామహేశ్వరి 1 సెట్, తాడిశెట్టి క్రాంతికుమార్ 1 సెట్, అయితగోని రాఘవేంద్ర 1 సెట్, భక్యా జడ్సన్ 1 సెట్, బుగ్గ శ్రీకాంత్ 1 సెట్, పాలకూరి అశోక్‌కుమార్ 1 సెట్, దేశ గాని సాంబశివరావు 1 సెట్ నామినేషన్లను దాఖలు చేశారు.

ప్రజా ఉద్యమాల నాయకున్ని గెలిపించాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ

నవతెలంగాణ-భువనగిరిఅర్బన్



ప్రజా ఉద్యమాల నాయకుడు సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంటు అభ్యర్థి ఎండీ జహంగీర్‌ను గెలిపించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ అన్నారు. సోమవారం భువనగిరి పట్టణ కేంద్రంలోని సింగన్నగూడెం, ఇందిరమ్మ కాలనీల్లో ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిరంతరం ప్రజా సమస్యలపై అలుపెరుగని పోరాటాలు చేసిన ప్రజా నాయకుడు జహంగీర్ అన్నారు. ఈ జిల్లాలో ఉన్న సమస్యలపైన ప్రజా పోరాటాలను నిర్వహించిన నాయకుడు అన్నారు. బీఆర్ఎస్ పాలనలో సమస్యలపరిష్కారం కోసం అనేక ఉద్యమాలు చేపట్టారని తెలిపారు. భువనగిరి పార్లమెంట్లో బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులను ఓడించి ప్రజా ఉద్యమ నాయకుడిని గెలిపించాలని వారన్నారు. నియోజకవర్గ సమస్యలు పరిష్కారమై అభివృద్ధి జరగాలంటే సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఆశలత, కాసు మాధవి, పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ కోమటిరెడ్డి చంద్రారెడ్డి, వనం రాజు, చింతల శివ, బందెల ఎల్లయ్య, కల్లూరి నాగమణి, కొత్త లక్ష్మయ్య అంజయ్య, మారన్న, మల్లేష్, అజయ్ బాబూ, రెడ్డి మల్లేష్, రఘు పాల్గొన్నారు.

చరిత్రకు ఆధారాలుశాసనాలే

నవతెలంగాణ-నకిరేకల్

శాసనాలు, పురావస్తు ఆధారాలే చరిత్రను నిర్మిస్తాయని ప్రముఖ గ్రామ నామాల పరిశోధకుడు డాక్టర్ మండల స్వామి అన్నారు.సోమవారం మండలంలోని చందుపట్ల గ్రామంలో రుద్రమదేవి మరణశాసనాన్ని సందర్శించి ఆయన మాట్లాడారు.చారిత్రకంగా చందుపట్ల గ్రామం ఎంతో సుప్రసిద్ధమైనదన్నారు.ఈ గ్రామ చరిత్రను ముందుతరాలకు అందించాల్సిన అవసరం ఉందన్నారు.రుద్రమదేవి శాసనాన్ని వెలుగులోకి తీసుకురావడానికి కృషిచేసిన గ్రామానికి చెందిన యువ పరిశోధకుడు డాక్టర్ టంగుటూరి సైదులును ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో సృజన సాహితీ సంస్థ అధ్యక్ష, కార్యదర్శులు పెరుమాళ్ళఆనంద్, డాక్టర్ సాగర్ల సత్తయ్య, ప్రముఖ పరిశోధకుడు కనకటి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



పేదల పక్షాన నిలబడి పోరాడే జహంగీర్‌ని గెలిపించాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యురాలు మల్లులక్ష్మీ

నవతెలంగాణ-మద్దిరాల

తుంగతుర్తి ప్రాంతంలో దొరలకు, భూస్వాములకు వ్యతిరేకంగా పేద ప్రజల పక్షాన నిలబడి పోరాటాలు నిర్వహించిన భీమిరెడ్డి నర్సింహారెడ్డి, మల్లు స్వరాజ్యంల పోరాట వారసుడు,సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ఎండి జహంగీర్‌ని పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లులక్ష్మి పిలుపునిచ్చారు. సోమవారం పోలుమల్ల, చందుపట్ల గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించి మాట్లాడారు.తుంగతుర్తి ప్రాంతంలో పేద ప్రజల సమస్యలు ఎక్కడ ఉంటే అక్కడ ఎర్ర జెండా పట్టుకొని పోరాడి వారి సమస్యలు పరిష్కారం చేసిన ఘనత సీపీఐ(ఎం)కే దక్కిందన్నారు.ఈ ప్రాంతంలో భీమిరెడ్డి నరసింహారెడ్డి,మల్లు స్వరాజ్యం పేదలకు ఇళ్లు, స్థలాల పంపిణీ, తాగునీరు సౌకర్యం, ఎస్సారెస్పీ ద్వారా నీళ్లు, గ్రామాలకు విద్యుత్ సౌకర్యం కల్పించారన్నారు.దొరలకు వెట్టి చేస్తున్న బీద సాధలను చైతన్య చేసి సంఘాలు పెట్టి వారికి కూలి రేట్లు పెంచి,బానిసత్వం నుండి విముక్తి కల్పించిన చరిత్ర ఉందన్నారు.మద్దిరాల మండలంలోని గ్రామ గ్రామాన ఎర్రజెండా పట్టుకుని పోరాటం చేసిన అనేకమంది పోరాటయోధు లు ఉన్నారని, అలాంటి పోరాట యోధుల వారసత్వం కలిగిన సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి జహంగీర్ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోటగోపి,సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి బి.మధు,సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కల్లేపల్లి భాస్కర్, మండల నాయకులు పాతూరి మల్లారెడ్డి,శిబిరాల నారాయణ,అల్లి మల్లయ్య,ఆకుల మల్లయ్య, పులుసు లింగయ్య,యాటకారి యాదగిరి,ఆకుల పద్మ,ఉపేంద్ర, మహేష్,అల్లి ముత్యం తదితరులు పాల్గొన్నారు.



సీపీఐ(ఎం) అభ్యర్థిని గెలిలిపించండి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మతతత్వ విద్వేషాలు లేపుతూ దేశసంపదను బడాబాబులకు దోచిపెట్టిన బీజేపీని పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించి సీపీఐఎం అభ్యర్థి ఎండి జహంగీర్‌ను గెలిపించాలని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు శ్రీరామోజు వెంకటేశ్వర్లు. కోరారు. సీపీఐఎం భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ఎండి జహంగీర్ గెలుపు కోరుతూ మండలపరిధి లోని కొత్తగూడెం గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పని ప్రదేశంలో సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరుతూ సోమవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధిహామీ చట్టాన్ని నిర్వీర్యం చేసి ఎత్తివేయాలని ఆలోచనతో బీజేపీ ప్రభుత్వం గత 9 సంవత్సరాల్లో ఆ చట్టానికి తూట్లు పొడిచిందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రెండు దఫాలుగా కాంగ్రెస్ ఎంపీలుగా ఉన్న సోదరులు ఈ ప్రాంతానికి ఏం చేయలేదన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి చెరుకుపెద్దులు, మండల కమిటీ సభ్యులు పజ్జూరు కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



నకిరేకల్ :ఈనెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో సీపీఐ(ఎం) భువనగిరి ఎంపీ అభ్యర్థి ఎండి.జహంగీర్‌ను గెలిపించాలని సీపీఐ(ఎం) మండలకార్యదర్శి రాచకొండ వెంకట్‌గౌడ్ అన్నారు.సోమవారం మండలంలోని నోముల గ్రామపంచాయతీ పరిధి ఇస్లాంపూర్ గ్రామంలో జహంగీర్‌ను గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మర్రి వెంకటయ్య, ఎండి సలీం, మాజీ ఎంపీటీసీ యరకలి అంజయ్య, శాఖ కార్యదర్శి లెగిసెట్టి శ్రీనివాస్, గ్యార సైదులు పాల్గొన్నారు.

సోషల్ మీడియా వేదికగా ప్రచారం

ఆరోపణలు, ప్రత్యారోపణలు

- మార్ఫింగ్ వీడియోలు,ఫొటోలతో పైశాచిక ఆనందం
- పట్టించుకోని అధికారులు

నవతెలంగాణ-సూర్యాపేట

పక్కనున్న మనిషిని పట్టించుకుంటారో లేదో గాని నిమిషానికి ఒక సారైనా ఫేస్‌బుక్,వాట్సాప్, ట్విట్టర్, ఇన్స్టాగ్రామ్‌లను చూడకుండా ఉండలేని పరిస్థితి నేడు సమాజంలో నెలకొంది. ప్రధానంగా యువతరం వీటికి బానిసగా మారింది. పలకరింపులు, శుభాకాంక్షలు, జ్ఞాపకాల షేరింగ్లతో ప్రారంభమైన సోషల్ మీడియా మోజు ఇప్పుడు ఎన్నికల్లో రాజకీయ ప్రత్యర్థులపై దాడికి వేదికయ్యింది. ప్రధానంగా ప్రస్తుతం 13 వ తేదీన జరుగనున్న పార్లమెంట్ ఎన్నికల వేళ వివిధ పార్టీల విభాగాలు, కార్యకర్తలు, అభిమానులు, అనుచరులు సోషల్ మీడియాను విపరీతంగా వాడుతున్నారు. తమకు అనుకూల ప్రచారంతో పాటు ప్రత్యర్థులపైన నేరుగానే విమర్శలను గుప్పిస్తున్నారు. వ్యంగ్యమైన కామెంట్లు, ఫొటోలతో రెచ్చగొట్టే ధోరణిని ప్రదర్శిస్తున్నారు. ఈ నేపథ్యంలో సామాజిక స్వేచ్ఛ కాస్త సోషల్ వార్‌గా మారి సోషల్ మీడియా శృతి మీరుతుంది. ఒకప్పుడు పార్టీల కార్యకర్తలు వీధుల్లో పడే గొడవలు కాస్త ఇప్పుడు ఫేస్‌బుక్, వాట్సాప్‌లకు వేదికగా మారాయి. ఆధారాలు లేకుండా వాట్సాప్‌లలో ఇష్టానుసారంగా ఆరోపణలు చేయడం ఆయా పార్టీల నాయకుల వీడియో, ఫొటోలను మార్ఫింగ్ చేస్తూ చేస్తున్న పోస్టులు అభ్యంతరకరంగా మారాయి. ప్రత్యక్షంగా చేసే ప్రచారం మీడియాలో ప్రకటనలతో పాటు సోషల్ మీడియాలో చేసే ప్రచారం పైనా తమ దృష్టి ఉంటుందని జిల్లా అధికారులు చెబుతున్నప్పటికీ ఆ మేరకు వారు దృష్టి పెట్టినట్లు కనిపించడం లేదు. నేడు సోషల్ మీడియా ప్రభావం ఒక క్లిక్‌తో విషయాన్ని విశ్వవ్యాప్తం చేయవచ్చు. అదేవిధంగా గోడరాతలు, ఫ్లెక్సీలు, మీడియా ప్రకటనలు, కటౌట్లు,సభలు, సమావేశాలు,ర్యాలీలు ఇవేవీ అవసరం లేకుండా తక్కువ ఖర్చుతో లక్షల మందికి అనుకున్న సమాచారాన్ని అభ్యర్థుల ప్రచారాన్ని చేరవేయేచ్చు.అదే మీడియాకు, సోషల్ మీడియాకు ఉన్న ప్లస్‌పాయింట్‌గా మారింది.అందుకే చేతిలో సెల్‌ఫోన్ ఉన్న ప్రతి ఒక్కరు దానికి బానిసలవుతున్నారు.ఇప్పుడు దీన్నే రాజకీయ పార్టీలు తమ ప్రధానప్రచార సాధనంగా వాడుకుంటున్నారు. తమ గురించి ఎలా ప్రచారం చేస్తే ఎక్కువ మంది లైక్, షేర్ చేస్తున్నారన్న దానిపై ఆరా తీస్తున్నారు. ప్రత్యర్థులకు ఎలాంటి కామెంట్లు వస్తున్నాయి తమ పరంగా ఎలాంటి కౌంటర్లు ఇవ్వాలనే వాటిని పరిశీలించేందుకు పలు పార్టీలు ఏకంగా సోషల్ మీడియా టీంలను ఏర్పాటు చేసుకుని వేతనాలిచ్చి మరీ నడిపిస్తున్నాయి. ప్రస్తుతం పార్లమెంట్ ఎన్నికల్లో గెలిచే అభ్యర్థి ఎవరని ప్రశ్నిస్తూ కింద ఏ, బీ, సీ, డీ అని ఆయా అభ్యర్థుల పేర్లు, ఫొటోలు పెడుతున్నారు.మరికొందరు సినిమాలో హీరో చేతిలో విలన్ దెబ్బలు తినే సన్నివేశాలను తమసోషోషల్ మీడియాలో షేర్ చేస్తూ పైశాచిక ఆనందాన్ని పొందుతున్నారు. కాంగ్రెస్ అభివృద్ధి గురించి, ప్రతిపక్ష బీఆర్ఎస్,బీజేపీ వాళ్లు అందులో లోటుపాట్లతో పాటు ఇంకా చేయాల్సిన పనుల గురించి తెలుపుతున్నారు. విమర్శలకైనా, ఆరోపణల కైనా ఒక హద్దు ఉంటుంది.ప్రత్యర్థిపై దాడి చేసే ముందు సంబంధిత అంశానికి సంబంధించిన ఆధారం కూడా ఉండాలి. కానీ ఇవేవీ పట్టించుకోకుండా సోషల్‌మీడియాలో వస్తున్న పోస్టులకు చాలామంది ఇష్టానుసారంగా కామెంట్లు, కౌంటర్లు పెడుతున్నారు.ఇది కాస్త విషమంగా మారుతుంది. సోషల్ మీడియాలో ప్రచారం అదుపు తప్పుతుండటంతో ఈ సోషల్ వార్ ముమ్ముందు ఎంతవరకు దారితీస్తుందో తెలియని పరిస్థితి నెలకొంది. వాట్సాప్ గ్రూపులలో అసభ్యకరమైన పోస్టింగులు పెడితే సంబంధిత గ్రూప్ అడ్మిన్‌పై చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరిస్తున్నారు.కానీ ఇవేమీ పట్టించుకుంటున్న పరిస్థితి జిల్లాలో కనిపించడం లేదు. ఎన్నికల వేళ అభ్యర్థులు చేస్తున్న ప్రత్యక్ష ప్రచారం మీడియాతో పాటు సోషల్ మీడియాలో చేసే ప్రచారంపై అధికారులు నిఘా పెడుతున్నారు.ఎంతటి వారైనా సరే అభ్యంతరకరంగా ఉన్న పోస్టింగులు పెడితే వారిపై కఠినచర్యలు తీసుకుంటామని ఎస్పీ రాహుల్‌హెగ్డే హెచ్చరిస్తున్నారు.